



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

## తెలంగాణ



RNI TELTEL/2021/81079

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 29, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-







# భూప్రళయం

- వరుస భూకంపాలతో మరుభూమిగా మయన్మార్
- థాయిలాండ్‌లోనూ పెను విధ్వంసం
- తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.5, 6.4, 7.3లుగా నమోదు
- మయన్మార్‌లో 200 మందికి పైగా మృతి
- 800 మందికి పైగా క్షతగాత్రులు
- బ్యాంకాక్‌లో మరో నలుగురు మృతి
- వేయి పడకల ఆస్పత్రి సహా పేకమేడల్లా కూలిన భవనాలు
- శిథిలాల కింద ఇంకెందరో !

నేలతల్లి ప్రకోపించింది. నిమిషాల వ్యవధిలో రెండు మహా విలయాలు.. కాళ్ల కింద ఉన్న భూమి ఒక్కసారిగా కదిలిపోయింది. చూస్తుండగానే భవనాలు పేకమేడల్లా కుప్పకూలాయి. మృత్యువు వికటాట్టహాసం చేసింది. బాధితుల రోదనలు మిన్నంటాయి. మయన్మార్, థాయిలాండ్‌లలో శుక్రవారం నిముషాల వ్యవధిలో రెండు శక్తివంతమైన భూకంపాలు సంభవించడంతో మహా విధ్వంసం చోటుచేసుకుంది. మయన్మార్‌లో కనీసం 200 మంది పైగా మరణించారు. 800 మందికి పైగా గాయపడ్డారు. థాయిలాండ్‌లోనూ నలుగురు చనిపోయారు. కాగా శిథిలాల కింద అనేక మంది చిక్కుకొని ఉండటంతో మృతులు, క్షతగాత్రుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉన్నది. ఇరు దేశాలూ అత్యయిక పరిస్థితి ప్రకటించి.. అంతర్జాతీయ సాయం కోసం అర్థించాయి.



## నారీనారీ నడుమ మురారీ

- ఇద్దరి యువతులను ప్రేమించి పెళ్లాడాడు!
- మూడు కుటుంబాలు అంగీకారం
- నిర్మల్ జిల్లాలో అరుదైన ప్రేమ వివాహం

అక్షర విజేత,నిర్మల్

నిర్మల్ జిల్లా లింగాపూర్ మండలం గుమ్నూర్ గ్రామంలో అరుదైన ప్రేమ వివాహం జరిగింది. ఒకే మండపంలో ఇద్దరు యువతులను ప్రేమించి, వారిద్దరి సమ్మతితో ఓ యువకుడు పెళ్లి చేసుకున్నాడు. ఈ వివాహానికి మూడు గ్రామాల ప్రజలు హాజరై వరుడు, వధువులును ఆశీస్సులు అందజేశారు. గుమ్నూర్‌కు చెందిన సూర్యదేవ్ అనే యువకుడు.. లాల్ దేవి, జలకర్ దేవి అనే యువతులను ప్రేమించాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు తెలుసుకొని, ముగ్గురు ఒప్పందం చేసుకుని ఈ వివాహాన్ని అధికారికంగా అంగీకరించారు.

-మిగతా 2లో

## బర్డ్‌ఫ్లూతో ఏపీలో 6 లక్షల కోళ్లు మృతి..


వివరాలు 2లో..

## ఐడియాస్ షేర్ చేస్కుందాం

- కేటీఆర్‌కు బ్రిడ్జ్ ఇండియా ఆహ్వానం
- లండన్‌లో 'ఇండియా వీక్ 2025' సదస్సు
- బీఆర్ఎస్ యంగ్ లీడర్‌కు ముఖ్య వక్తగా చాన్స్
- పాల్గొంటున్న భారత్-బ్రిట్ వ్యాపారవేత్తలు
- ప్రవాస భారతీయులతో భేటీ కానున్న కేటీఆర్



## కేంద్ర ఉద్యోగులకు డీఏ2శాతం

### పెంపునకు క్యాబినెట్ ఆమోదం

అక్షర విజేత, హైదరాబాద్:

కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం), పింఛన్‌దారులకు డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్)ను 2 శాతం పెంపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో జనవరి 1 నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) రేటు 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాపై ప్రతి సంవత్సరం రూ. 6,614.04 కోట్ల మేరకు భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వంలోని సుమారు 48.66 లక్షల మంది ఉద్యోగులకు, 66.55 లక్షల మంది పింఛనుదారులకు ప్రయోజనం చేకూరుతుంది. ఏడో వేతన సంఘం ఆమోదించిన సూత్రానికి అనుగుణంగా ఈ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పోషక ఆధారిత పీఅండ్‌కే ఎరువులకు సబ్సిడీ మంజూరు చేస్తూ కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది.

-మిగతా 2లో





## తెలంగాణ ప్రభుత్వానికి షాకిచ్చిన కేంద్రం

అక్షర విజేత, హైదరాబాద్:

పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా కల్పించాలంటూ తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కృష్ణానదీ జలాలపై తెలంగాణ, ఏపీ మధ్య వివాదం కోర్టులో ఉన్న నేపథ్యంలో జాతీయ హెూదా సాధ్యం కాదని జల్శక్తి శాఖ స్పష్టం చేసింది.

-మిగతా 2లో

# నారీనారీ నడుమ మురారీ

వివాహానికి ముందు, మూడు కుటుంబాల సమ్మతితో బాండ్ పేపర్ రాసి ఇచ్చారు. తద్వారా భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్య తీసుకున్నారు.

**గ్రామస్థుల సమక్షంలో**

గ్రామస్థుల సమక్షంలో ఘనంగా జరిగిన వివాహ వేడుకలో రెండు కుటుంబాల పెద్దలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సంప్రదాయ బద్ధంగా సూర్యదేవ్, లాల్ దేవి, జలకర్ దేవి వివాహ బంధంతో ఏకమయ్యారు. ఈ అరుదైన పెళ్లి గురించి తెలుసుకున్న ఇతర గ్రామాల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ అరుదైన వివాహం ఇప్పుడు గ్రామంలోనే కాకుండా, సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశంగా మారింది.

# ఐడియాస్ షేర్ చేస్కుందాం

అక్షర విజేత, హైదరాబాద్:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక సదస్సుకు ఆహ్వానం అందింది. బ్రిటన్‌లో జరిగే 'ఐడియాస్ ఫర్ ఇండియా-2025' సదస్సుకి రావాలంటూ బ్రిడ్జ్ ఇండియా సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. మే 30 తేదీన లండన్‌లోని రాయల్ లాంకాస్టర్ హొటల్లో జరిగే సదస్సుకు కేటీఆర్‌ను ముఖ్య వక్తగా పిలుస్తూ బ్రిడ్జ్ ఇండియా వ్యవస్థాపకుడు ప్రతీక్ దత్తానీ తాజాగా ఆహ్వాన లేఖ పంపారు. 2023లో ఇదే కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ ప్రసంగం అందరినీ ఆకట్టుకున్నాయని ప్రతీక్ పేర్కొన్నారు. ఈసారి కూడా లండన్ వ్యాపార వర్గాలు, ఇండో-యూకే కారిడార్లోని ముఖ్య వ్యక్తులు, తెలుగు ప్రవాసులు కేటీఆర్‌ను కలవడానికి, ఆయన ప్రసంగాన్ని వినడానికి ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వం మారినప్పటికీ కేటీఆర్‌ను ప్రత్యేకంగా ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు ఆహ్వానిస్తున్నామని ప్రతీక్ దత్తానీ లేఖలో ప్రస్తావించారు.

**సదస్సుకు భారత్-బ్రిటన్ వ్యాపార రంగ ప్రముఖులు**

ఈ కార్యక్రమానికి హాజరైతే భారత్, ఇంగ్లాండ్ దేశాల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరుచుకునే అవకాశం కలగడంతో పాటు, తెలంగాణతో ప్రత్యేక అనుబంధం ఏర్పడే అవకాశం ఉందని ప్రతీక్ ఆశాభావం వ్యక్తం చేశారు.'ఐడియాస్ ఫర్ ఇండియా' సదస్సుకి భారత్-బ్రిటన్ వ్యాపార రంగ ప్రముఖులు, పాలసీ మేకర్లు, తెలుగు ప్రవాసులు సహా 900 మందికి పైగా ప్రముఖులు హాజరవుతారు. ఈ వేదికలో భారత ఆర్థిక ప్రగతి, విదేశీ పెట్టుబడుల అవకాశాలు, వాణిజ్య సంబంధాల పురోగతి వంటి అంశాలపై ప్రధానంగా చర్చలు జరుగుతాయి. కేటీఆర్ తన పర్యటనలో బ్రిటన్ పారిశ్రామికవేత్తలు, తెలుగు ప్రవాసులతో ప్రత్యేకంగా సమావేశం అవుతారు.

# కేంద్ర ఉద్యోగులకు డీఏ2శాతం

రూ.37,216 కోట్లు మంజూరు చేయనుంది. న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ పథకం కింద 28 రకాల పోషక ఆధారిత ఎరువుల గరిష్ట చిల్లర ధరను తయారీదారులు, దిగుమతిదారులు తగినంత స్థాయిలో నిర్ణయించేందుకు అనుమతి ఇచ్చింది. 2025 ఖరీఫ్ సీజన్‌లో (2025 ఏప్రిల్ 1 నుంచి 2025 సెప్టెంబర్ 30 వరకు) ఫాస్పరస్ అండ్ పొటాషియం (పీఅండ్‌కే) ఎరువులపై పోషక ఆధారిత సబ్సిడీ (ఎన్‌బీఎస్) రేట్లను మంత్రివర్గం ఆమోదించింది. ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడానికి ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ తయారీ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ వ్యవస్థలో భారీ పెట్టుబడులను (ప్రపంచ/దేశీయ) ఆకర్షించడంతో బలమైన వ్యవస్థను అభివ ృద్ధి చేయడంలో సహాయపడే పథకమని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రూ.59,350 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో రూ.4,56,500 కోట్ల విలువైన ఉత్పత్తుల ఉత్పత్తికి అవకాశం ఉంటుందని పేర్కొంది. 91,600 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపింది.

బీహార్‌లో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్ఎఎం)లో 4-లేన్ గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ పాట్నా-అర్రా-ససారాం కారిడార్ (ఎన్‌హెచ్-119ఎ) (120.10 కిలో మీటర్ల) నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బీహార్‌లోని కోసి మెచి ఇంట్రా-స్టేట్ లింక్ ప్రాజెక్ట్‌ను ప్రధాని క ృషి సించాయి యోజన- యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్స్ ప్రోగ్రామ్ (పీఎంకెఎస్‌వై-ఏఐబీపీ) కింద చేర్చడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.6,282.32 కోట్లు, ఇందులో బీహార్‌కు కేంద్ర సహాయం రూ.3,652.56 కోట్లు ఉంటుంది. ఈ ప్రాజెక్టు మార్చి 2029 నాటికి పూర్తి కానుంది.

# బర్డ్‌ఫ్లూతో ఏపీలో 6 లక్షల కోళ్లు మృతి

అక్షర విజేత, హైదరాబాద్:

ఏపీలోని 8 ప్రాంతాల్లో బర్డ్‌ఫ్లూ విజృంభించినట్లు పారిస్‌కు చెందిన వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యానిమల్ హెల్త్ వెల్లడించింది. కోళ్ల ఫామ్స్‌తో పాటు ఇంట్లో పెంచుకునే కోళ్లకూ ఇది సోకిందని తెలిపింది. రాష్ట్ర తూర్పు ప్రాంతాల్లో 5ఛీ1 ఎక్కువగా విస్తరించినట్లు పేర్కొంది. దీనివల్ల 6,02,000 కోళ్లు చనిపోయినట్లు వివరించింది. కాగా ఇటీవల ఉ.గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ కేసులు నమోదైన విషయం తెలిసిందే.

## తెలంగాణ ప్రభుత్వానికి షాకిచ్చిన కేంద్రం

ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరిగి పంపినట్లు లోక్సభకు కేంద్రం వెల్లడించింది. 2024 డిసెంబర్లోనే ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. ఈ మేరకు ఎంపీ చామల కిరణ్కుమారెడ్డి అడిగిన ప్రశ్నకు జలశ్కక్తిశాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది.

# శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి జాతరలో కోలాట నృత్య ప్రదర్శన



అక్షర విజేత వినాయకపురం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం, వినాయకపురం గ్రామంలో ఏం చేసి ఉన్న శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ తల్లి జాతర మహెూత్సవంలో భాగంగా 5 రోజులు జాతర నిర్వహించిన సందర్బంగా. కోలాటం గురువు అచ్యుత పండు ఆధ్వర్యం లో శ్రీ పవన పుత్ర కోలాట భజన మండలి (వినాయకపురం) సీతారామ కోలాట భజన బృందం (తిరుమకుంట ),అభయంజనేయ కోలాట భజన మండలి (నారాయణపురం),శ్రీ

రాజరాజేశ్వరి కోలాట బృందం (మామిళ్లవారి గూడెం),పూర్ణ ప్రజ్ఞ కోలాట బృందం (మల్కారం), శ్రీ వెంకటదుర్గ (ఆసుపాక) వారిచే కోలాట ప్రదర్శనలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అమ్మవారి అలంకరణతో త్రిసులం పట్టుకొని వేసిన నృత్యం పలువురిని ఆకట్టుకుంది.ఈ కోలాట నృత్యం పలువురు ప్రశంసించారు.

# భూప్రళయం



అక్షర విజేత, నెపిడా, బ్యాంకాక్ :

మయన్మార్, థాయిలాండ్‌లలో తీవ్ర భూకంపాలు సంభవించాయి. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై వరుసగా 7.7, 6.4గా నమోదవగా.. థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో 7.3గా నమోదైంది. మయన్మార్‌లో మిట్ట మధ్యాహ్నం 12.50 ప్రాంతంలో మొదటిసారి భూమి తీవ్రంగా కంపించింది. తర్వాత వరుసగా ఆరు సార్లు ప్రకంపనలు సంభవించాయి. భూమి తీవ్రంగా కంపించడంతో భవనాల్లోని అలారమ్‌లు మోగాయి. భయాందోళనలతో వేలాదిమంది ప్రజలు రోడ్లపైకి వచ్చారు. మయన్మార్‌లో కనీసం 200 మంది పైగా మరణించారని స్థానిక మీడియా పేర్కొంది. శిథిలాల కింద చిక్కినవారి అచూకీ తెలియకపోవటంతో మృతుల సంఖ్య భారీగా ఉండే అవకాశమున్నది. మయన్మార్, థాయిలాండ్‌లలో అత్యవసర పరిస్థితి విధించారు. బ్యాంకాక్ నగరాన్ని విపత్తు ఏరియాగా ప్రకటించారు. రోడ్లు, వంతెనలు, భవనాలు పెద్ద సంఖ్యలో ధ్వంసమయ్యాయి. డ్యామ్‌ల పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. మొదటిసారి ప్రకంపనలు రాగానే మెట్రో రైలు వ్యవస్థతో సహా మొత్తంగా రవాణా వ్యవస్థనంతటినీ నిలిపివేశారు. గ్రేటర్ బ్యాంకాక్ ఏరియాలో కోటీ 70 లక్షల మందికి పైగా నివసిస్తుంటారు. వీరిలో చాలామంది బహుళ అంతస్తుల భవంతుల్లోనే జీవిస్తుంటారు. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో బ్యాంకాక్‌లో ప్రకంపనలు సంభవించాయి. ఈ భూకంపాల కారణంగా బ్యాంకాక్‌లో నిర్మాణంలో వున్న 30 అంతస్తుల భవనం పేకమేడలా కుప్పకూలింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించగా, 90 మంది గల్లంతయ్యారని థాయిలాండ్ రక్షణ మంత్రి తెలిపారు. భవన శిథిలాల కింద 80 మంది వరకు చిక్కుకుని వుండవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భూకంపం ధాటికి నిర్మాణంలో ఉన్న పలు అంతస్తుల భవనం చిగురుటాకులా కంపిస్తూ కుప్పకూలడంతో పెద్ద ఎత్తున దుమ్ము మేఘాలు ఏర్పడ్డాయి. పైగా ఆ అంతస్తుల పైన క్రేన్ కూడా వుండడంతో ప్రజలు భయంతో కేకలు వేస్తూ రోడ్లపై పరుగులు పెడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భవనాలపై గల స్విమ్మింగ్ పూల్స్‌లోని నీరు అంత ఎత్తు నుండి జలపాతాల్లా కిందకు కారుతుండడం వీడియోల్లో కనిపిస్తోంది. భూ ప్రకంపనలు మరిన్ని రావచ్చనే భయంతో బ్యాంకాక్‌లోని ప్రజలు భవనాలు ఖాళీ చేసి రోడ్లపైనే మకాం వేశారు. మయన్మార్‌లోని సాగింగా నగరానికి వాయవ్యంగా భూమిలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉందని అమెరికా, జర్మనీ జియోలాజికల్ సర్వే సెంటర్లు తెలిపాయి. దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ ఈ భూకంపం ప్రభావం ఉందని థాయిలాండ్ విపత్తు నిర్వహణా విభాగం తెలిపింది. పరిస్థితులను అంచనా వేసేందుకు ప్రధాని షినవ్రత అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

కూలిన మసీదు.. 20 మంది మృతి?

మయన్మార్ ప్రాచీన రాజధాని నగరమైన ఈ మాండలారులో భూకంపం ధాటికి రాజభవనంలో కొంత భాగం, పలు ఇతర భవంతులు కూలిపోయాయి. ఇక్కడ మసీదు కూలిపోవడంతో శుక్రవారం ప్రార్ధనలు చేస్తున్న వారిలో దాదాపు 20 మంది చనిపోయారని వార్తలు అందుతున్నాయి. ఈ ప్రాంతం భూకంపాలు తరచుగా సంభవించే ప్రాంతమైనందున సాధారణంగానే ఇక్కడ ప్రజలు తక్కువగా నివసిస్తుంటారు. పైగా పెద్ద పెద్ద ఎత్తైన భవనాలు ఉండవు. ఈ నగరానికి సమీపంలో 90 ఏండ్ల నాటి వంతెన ఒకటి కుప్పకూలింది. మరో ప్రధాన నగరమైన యాంగాన్‌తో మాండలారును కలుపుతున్న హైవేలో కొంత భాగం కూడా దెబ్బతింది. రాజధాని నెపిడాలో పలు ఆలయాల శిఖరాలు నేలమట్టమయ్యాయి. హెటెట్ నయింగ్ నగరంలో టీ దుకాణం జనాలతో చాలా రద్దీగా ఉందనీ, ఒక్కసారి ఆ దుకాణం కుప్పకూలిపోయిందనీ, అక్కడి పరిస్థితి చాలా భయంకరంగా ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

భారత్, చైనాలోనూ%ౌ

%ఈ భూకంపాల ప్రభావం పొరుగు దేశాలైన భారత్, చైనా, కంబోడియా, బంగ్లాదేశ్‌లలోనూ కనిపించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయల్లో ప్రకంపనలు నమోదయ్యాయి. భయాందోళనలతో ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. మేఘాలయలోని ఈస్ట్‌గారో హిల్స్‌లో ప్రకంపనలు తీవ్రత 4గా నమోదవగా, బంగ్లాదేశ్‌లో 7.3గా నమోదైంది. చైనాలోని యునాన్, సిచువాన్ ప్రావిన్స్‌ల్లో కూడా భూకంపం ప్రభావం కనిపించింది. మయన్మార్‌తో గల సరిహద్దులోని రులీ నగరంలో ఇండ్లు దెబ్బతిన్నాయి. కొందరికి గాయాలయ్యాయని చైనా మీడియా వార్తలు తెలిపాయి.

**సాయమందించండి**

ఈ భారీ విపత్తు వేళ అంతర్జాతీయ సమాజం చేయూతనందించాలని మయన్మార్ సైనిక పాలకులు విజ్ఞప్తి చేశారు. నెపిడాలో భూకంప బాధితులకు వైద్య సాయం అందిస్తున్న ఆస్పత్రిని మిలటరీ చీఫ్ మిన్ ఆంగ్‌లయాంగ్ సందర్శించారు.నెపిడా ఆస్పత్రిలో అంతులేని విషాదంమయన్మార్ రాజధాని నెపిడాలో వేయి పడకల ఆస్పత్రి భవనం పూర్తిగా నేలమట్టమైంది. ఈ శిథిలాల కింద డజన్ల సంఖ్యలో చిక్కుకుని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. అక్కడ పరిస్థితి వర్ణించేందుకు కూడా మాటలు చాలడం లేదని అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు తమ కథనాల్లో పేర్కొన్నారు. ఆస్పత్రి వెలుపల వరుసగా క్షతగాత్రులను నేలపైనే పడుకోబెట్టి చికిత్సలు అందిస్తున్నారు. ఈ ఆస్పత్రిని కొత్తగా నిర్మించారు. దీంతో ఇక్కడ మృతుల సంఖ్య అధికంగా ఉండొచ్చుననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మయన్మార్‌లో రెండో అతిపెద్ద నగరమైన మాండలారు భూకంప కేంద్రానికి సమీపంగా ఉంది.

## భూకంపం ధాటికి మయన్మార్‌లో 59 మంది మృతి

మయన్మార్ దేశం ఇవాళ భారీ భూకంపం దాటికి విలవిల్లాడింది. రిక్టర్ స్కేలుపై ఈ భూకంపం తీవ్రత గరిష్ఠంగా 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్ లో 59 మంది మృతి చెందారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద కొందరు చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. పలువురికి గాయాలయ్యాయి. అటు, మయన్మార్ రాజధాని నేపిడాలో ఎమర్జెన్సీ ప్రకటించారు. భూ ప్రకంకపనల ప్రభావంతో మాండలే నగరంలో ఐకానిక్ వంతెన కూడా కూలిపోయింది. దేశంలో పలు చోట్ల ఎత్తయిన ప్రార్ధనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో, మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందించాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేసింది.థాయిలాండ్ లోనూ ఇవాళ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. రాజధాని బ్యాంకాక్ లో ఓ భారీ భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు మరణించారు. ఈ భవనం శిథిలాల్లో 80 మంది చిక్కుకున్నట్టు థాయిలాండ్ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటివరకు ఏడుగురిని కాపాడారు.

## గట్టు మైసమ్మ ఆలయ భూమిని కాపాలంటూ.. కలెక్టర్ కు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకి ఫిర్యాదు చేసిన కొమ్మిడి మహిపాల్ రెడ్డి





అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో :

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని ప్రజల ఆరాధ్య దైవం గట్టు మైసమ్మ అమ్మవారి ఆలయ భూమిని, ఆలయ ప్రాంగణం సింగరాయి గుండ్లులను కొందరు (కాకతీయ బిల్డర్స్) తొలగించారని కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి, దేవాదాయ శాఖ కమిషనర్ తెలంగాణ హనుమంతరావుకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గట్టు మైసమ్మ వద్దగల గుండ్లను కూడా ప్రమాద స్థాయికి చేరుకున్నాయని, భారీ పేలుడు ప్రభావం రాత్రింబవల్లు భక్తులకు ఇబ్బందిగా మారుతుందని, ఆలయ ప్రతిష్టను భంగం కలిగించేలా నిర్వహిస్తున్నారని, ఆలయా పరిసరాల భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆలయ ప్రతిష్టను,ఆలయ భూమిని సంరక్షించి కబ్జాదారులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు కొన్నే మాధవి,మమత శర్మ, నాయకులు గార్లపాటి భాను ప్రకాష్ రెడ్డి,యువ మోర్చా నాయకులు అనిల్ గౌడ్,పవన్ సింగ్,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జనం మంచే తన మంచిగా భావించే నాయకుడు మన గోపన్న

అక్షర విజేత ఖమ్మం:



కన్న తల్లికి సాటి, అన్నపూర్ణకు మేటి, ఎన్ని తరముల నాటిదో మన ఊరు, ఎన్ని వరముల తోటిదో మన ఊరు అని నమ్మిన వ్యక్తి ఈ నాయకుడు. నాయకుడంటే బాధ్యత వహించటం కాదు బాధ్యతతో సేవ చేయడం. నిజాయితీ నిబద్ధతకు నిలువెత్తు రూపం,చెన్నారం గ్రామం ముద్దుబిడ్డ మేధావి, విద్యావంతుడు, సంస్కరణ వేత్త మన గోపన్న. గ్రామానికి సేవలు చేయాలని దృఢ సంకల్పంతో రాజకీయాల్లో అడుగు పెట్టి తనదైన శైలిలో గ్రామ యువతకు , విద్యార్థులకు, క్రీడాకారులకు చేయూతనందిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న యువ నాయకుడు గోపినాథ్.

పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి మండలం, చెన్నారం గ్రామం గంజికుంట్ల గోపీనాథ్ వయసు 45 గ్రామంలోని పుట్టి తన గ్రామానికి ఏదైనా మంచి చేయాలి అనే ఆలోచనతో గ్రామ యువతకు అందుబాటులో ఉంటూ క్రీడాకారులకు, విద్యార్థులకు, గ్రామ యువకులకు తనదైన శైలిలో గ్రామానికి తన తోడ్పాటును అందిస్తున్న యువ నాయకుడు గోపీ విద్యార్థి దశ నుంచి మంచి ఆలోచనలతో క్రీడా స్ఫూర్తితో తనదైన శైలిలో గ్రామ యువతను మంచి క్రీడాకారులగా, విద్యావంతులుగా చేయాలని ఆలోచన ఉండేది. గత కొన్ని సంవత్సరాలుగా క్రీడాకారులకు క్రికెట్, షటిల్ ,క్యారం బోర్డు, చెస్, కబడ్డీ క్రీడాకారులకు తన సొంత ఖర్చులతో కావలసిన ఆట వస్తువులను అందించటం క్రీడా స్ఫూర్తిని క్రీడాకారుల్లో పెంచడం తోపాటు విద్యార్థులు మంచిగా చదువుకోవాలని పుస్తకాలు కొన్ని ఇతర వస్తువులను అందించటం విద్యార్థులు ఈ సమాజంలో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవాలంటే చదువు క్రీడాల ద్వారానే అది సాధ్యమని మొదటి నుంచే విద్యార్థులను క్రీడాకారులను ప్రోత్సాహం అందించేవాడు. గోపినాథ్ మాటల్లో చెన్నారం గ్రామం.సాధారణంగా అందరూ అంటుంటారు నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందని నేను అంటాను మన ఊరు మంచిదైతే ప్రపంచమే అందంగా ఆహ్లాదకరంగా ఉంటుందని

మా వూరిలో నీళ్ళు ఏరులై పారుతునే ఉంటుంది , మేము ఎప్పుడు నీటి సమస్యను చూడలేదు. మా చుట్టూ వున్న నేల , పొలాలు సస్యశామలమై పచ్చదనంతో హరిత వర్ణములో ఎప్పుడూ కంటికి ,మనస్సుకు ఇంపుగా సొంపుగా ఉంటూనే వున్నాయి.ఏడాది పొడుగునా పంటలు పండే సారవంతమైన భూములు ఉన్న ప్రాంతం మా ఊరులో కరువు కాటకాలు గాని, ప్రకృతి కన్నెర్ర చేయటం గాని చేయలేదు, మేము ఎరగము. అభ్యుదయ రైతులు, ప్రకృతి వ్యవసాయకులు, పశు పోషకులు కొదవలేదు మా ఊర్లో

మా ఊరు ప్రవాసుల గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రపంచంలో ఎక్కడ స్థిరపడినా మూలాల్ని మరచిపోని మహనీయులు మా గ్రామస్తులు. వారి వదాన్యత కి గుర్తులు మా ఊరు బడిలో , గుడిలో , ఆఖరికి స్మశానంతో పాటు గ్రామంలో అడుగడుగునా కనిపిస్తాయి అని నమ్మి నాయకుడు గోపీనాథ్. ఈసారి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి గ్రామాన్ని ముందుకు నడిపించాలని దృఢ సంకల్పంతో అడుగులు వేస్తున్న ఈ యువ నాయకుడు.

## సిఇఐఆర్ పోర్టల్ ద్వారా 125 సెల్ ఫోన్ రికవరి చేసిన పోలీస్ కమిషనర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

ఈ మధ్య కాలంలో నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో సెల్ ఫోన్స్ లు పోయినవారివి దాదాపు 125 ఫోన్ లను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరి చేసి వారికి అందచేయడం జరిగిందని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రతీఒక్కరు వారి సెల్ ఫోన్లను వాడడంలో అప్రమత్తంగా ఉండాలని , సైబర్ నేరాల పట్లకూడా అప్రమత్తంగా ఉండాలని , ఎవ్వరైనా వారి సెల్ ఫోన్ పోయినట్లయితే వారు వెంటనే సిఇఐఆర్ పోర్టల్ లో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలి అని, అలా చేసినట్లయితే త్వరగా వారి సెల్ ఫోన్స్ ను పట్టుకోవడం సులువవుతుందని అన్నారు. ప్రజలు ఈ పద్ధతిని సద్వినియోగపర్చుకోవాలని తెలియజేశారు. సెల్ ఫోన్లను రికవరీచేయడంలో కృషిచేసిన నవీన్, %ూజ% 176, టౌన్ 4 %ూా%, నజీమ్ (పిసి 610), నిజామాబాదు రూరల్ %ూా% , మహిళా పి.సి 2704 , టౌన్ 1 పి.యస్. ఆర్. సుష్మ, మహిళా పి.సి 2312 ఐ.టి సెల్ లను అభినందించినట్లు తెలిపారు. సెల్ ఫోన్ లు లభ్యం అయిన వారు తమ సంతోషాన్ని పోలీస్ కమీషనర్ తో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వా రెడ్డి, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ నిషిత్, కో –ఆర్డి నేటర్ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




## మరణించిన సిబ్బంది కుటుంబానికి ఎక్సగ్రేషియా చెక్ అందజేసిన పోలీస్ కమీషనర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

పోలీస్ కమిషనరేట్లో విధులు నిర్వహిస్తూ గత సంవత్సరం అనారోగ్యంతో ఆర్ ఎస్ఐ ఎఆర్ సోలమన్ మరణించగా ఆయన కుటుంబానికి పోలీస్ కమీషనర్ పి.సాయిచైతన్య చేతులమీదగా శుక్రవారం రూ. 16 లక్షల ఎక్సగ్రేషియా చెక్కును ఆయన కుమారుడైన కిరణ్ రాజ్ కు అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి , ఎ.ఓ అనిసాబేగం , రిజర్వు ఇన్స్పెక్టర్ల తిరుపతి ( అడ్మిన్ ), శ్రీనివాస్ (వెల్ఫేర్ ) , సతీష్ ( హెూమ్ గార్డ్స్ ), పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు షకిల్ పాషా , డి.పి.ఓ సీనియర్ అసిస్టెంటు పి. రాజేశ్వర్ బాధిత వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## కరీంపూర్‌లో రంజాన్ కానుకల పంపిణీ

**పేద ప్రజలకు రంజాన్ కానుకలు పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నా కరీంపూర్ తాజా మాజీ సర్పంచ్ సుందరి అనిల్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

రంజాన్ పండుగ సందర్భంగా ఏ ముస్లిం కుటుంబం ఆకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో రంజాన్ కానుకలు పంపిణీ చేయడం జరుగుతుందని కరీంపూర్ తాజా మాజీ సర్పంచ్ సుందరి అనిల్ అన్నారు. శుక్రవారం రంజాన్ పండుగ సందర్భంగ కోట్ పల్లి మండల పరిధిలోని కరీంపూర్ తాజా మాజీ సర్పంచ్ సుందరి అనిల్ పేద ప్రజలకు రంజాన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మనం సంపాదించిన దాంట్లో పేద వారికి కొంత సహాయం చేయాలని తెలిపారు.రంజాన్ కిట్లలో 10 రకాల ఆహార సామగ్రి ఉంటుందని,ప్రతి ఒక్కరు వారికి తోచిన విధంగా పేదవారికి సహాయం చేయడం వల్ల ఎవ్వరు కూడా పండుగ వేళ ఆకలితో ఉండరని అన్నారు.

# జీవితంలో విద్యార్థి దశ కీలకం

**ఏం సాధించాలన్నా ఇప్పటి నుండే ప్రణాళికలు తయారు చేసుకోవాలిలి**
**గడిచిన సమయం మళ్లీ దొరకదు సమయానికి విలువ ఇవ్వాలి**
**చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు**
**మర్కూక్ ఎస్ఐ దామోదర్,**





**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం లోని కేజీబీవీ స్కూల్ లో విద్యార్థినిలకు మహిళల రక్షణ చట్టాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్ పోక్సో షీ టీమ్స్ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన మర్కూక్ ఎస్ఐ దామోదర్, గజ్వేల్ షీటీమ్ బృందంఈ సందర్భంగా మర్కూక్ ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు.కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.నూతన చట్టాలతో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది.నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు మరియు పిల్లలు ఎవరితోటైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు. లేనిపక్షంలో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# రైతుల గోస వినని కాంగ్రెస్ ప్రభుత్వం



**ధ్వజమెత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నిజామాబాద్, రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా పంటలకు సాగు నీరు లేక చేతికందే వరి పంటలు ఎండుబారుతూ రైతులు ఆందోళన చెందుతున్నారని రైతుల గోస వినే నాథుడే కరవయ్యాడని నిజామాబాద్ అర్బన్ ఎమ్యెల్యే ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ధర్నా చౌక్ లో నిర్వహించిన రైతు సత్యాగ్రహ దీక్షలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ధ్వజమెత్తారు. పంటలకు సాగు నీరు లేక చేతికివచ్చిన పంటలు ఎండుబారుతుండగా ఆదుకోలేని దుస్థితిలో ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని చేసిన హామీలు ఎక్కడిపోయాయని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నిజాం సుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభంపై ప్రభుత్వం మౌనంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం అందించలేదని, ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతులు కంట నీరు పెడతున్నారని మండిపడ్డారు. అకాల వర్షాలు, కరెంట్ కొరత కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని, ఎకరానికి రూ.30,000 నష్టపరిహారం అందించాలని, రూ.2 లక్షల రుణమాఫీ తో పాటు రూ.15,000 రైతు భరోసా అందజేయాలని డిమాండ్ చేశారు. వరికి రూ.500 బోనస్ అందించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుపై కాంగ్రెస్ నేతలు అసహనం చూపుతున్నారని, కానీ పసుపు రైతులకు ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. గతంలో పసుపు రైతుల కోసం రోడ్డెక్కిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు మౌనంగా ఉండటం దురదృష్టకరమన్నారు. వరి కోతలు ప్రారంభమైనందున వెంటనే ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి, సకాలంలో కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. బస్తాలు, లారీలు తదితర సదుపాయాలు సమకూర్చాలని అన్నారు. రైతుల కష్టాలను పట్టించుకోని ఈ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసి, సమస్యలను పరిష్కరించాలి అని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఇందూరు జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కిసాన్ మోర్చా రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివిధ మోర్చాల జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్వాసితులపై చిత్తశుద్ధి లేని అధికార, ప్రతిపక్ష పార్టీలు

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి



**అక్షర విజేత గజ్వేల్:**

అసెంబ్లీ సమావేశాలలో నిర్వాసితులకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు ఉంటాయని ఆశించిన నిర్వాసితుల ఆశలు అడియాసలే అయ్యాయని దీనితో మల్లన్న సాగర్ నిర్వాసితుల పై అధికార, ప్రతిపక్ష పార్టీలకు చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో సిద్దిపేట జిల్లాలోని మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్వాసితుల పెండింగ్ నష్ట పరిహారాలు, ప్యాకేజీలు, కాలనీలలో మౌలిక వసతుల కోసం బడ్జెట్ సమావేశాలలో నిధులు కేటాయించాలని పలు పార్టీలు, ప్రజా సంఘాలు,నిర్వాసితులు చాలా రోజుల నుండి కోరుతున్నారు. అసెంబ్లీ సమావేశాలలో నిర్వాసితుల పక్షాన మాట్లాడడంలో గాని వారిని ఆదుకోవడానికి నిధులు కేటాయించడంలో గాని అధికార పార్టీతో సహా ప్రతిపక్ష పార్టీలు సైతం విఫలమయ్యాయని అన్నారు.బహిరంగ ప్రదేశాలలో నిర్వాసితులను ఆదుకుంటామని పేపర్ ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో ఎలాంటి కార్యాచరణ అమలు కావడం లేదని ప్రతిపక్ష పార్టీలు సైతం ఆదుకోవాలని మీడియా ముందు వచ్చి మాట్లాడడం తప్ప అసెంబ్లీ సమావేశాలలో బిఎసిలో చర్చ జరిగినప్పుడు కానీ అసెంబ్లీ ప్రారంభం సమావేశాలలో మాట్లాడడానికి గాని కృషి చేయకుండా నామమాత్రంగా కట్ మోషన్ ద్వార మాట్లాడుతున్నామని కాలయాపన చేస్తూ రాజకీయ పార్టీల మునగడ కోసం ఎవరికి వారు ప్రయత్నం చేస్తున్నారని వారి వ్యవహార శైలిని నిర్వాసితులైన ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా సహాయం కోసం ఎదురుచూస్తున్న అర్హులైన నిర్వాసితులను అధికారంలో ఉన్న ప్రభుత్వం జోక్యం చేసుకొని నిర్వాసితుల పక్షాన నిధులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా నిర్వాసితులు పోరాడి సాధించుకుంటామని హెచ్చరించినారు.

# సీపీ సాయి చైతన్యని కలసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

జిల్లాలో అడ్డూఅదుపు లేకుండా సాగుతున్న గంజాయి అక్రమ రవాణా, బీజేపీ కార్యకర్తలపై దాడులు, బీజేపీ కార్యకర్తలపై దాడులు, అలాగే క్రికెట్ బెట్టింగులు, బెట్టింగ్ యాప్‌ల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్యని కలుసుకుని జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితి చక్కదిద్దేలా తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న కొన్ని విషయాలు పరిణామాల పై వివరించడం జరిగింది. ఇటీవల జిల్లాలో కొన్ని అనేక అవాంఛిత ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రజల్లో భద్రతా విశ్వాసం పెంచేందుకు పోలీసులు మరింత కృషి చేయాలని కోరారు. గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా. విక్రయాలు పెరుగుతుండటంతో యువత భవిష్యత్తు అంధకారంలో పడుతోందని దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల బీజేపీ కార్యకర్తలపై రాజకీయ ప్రేరిత దాడులు పెరుగుతున్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, కార్యకర్తలకు భద్రత కల్పించాలని కోరారు. అలాగే అక్రమంగా నిర్వహిస్తున్న క్రికెట్ బెట్టింగులు, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు యువతను అనాశనంలోకి నెడుతున్నాయి. ఈ యాప్‌లను ఉపయోగించి అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయని సమాచారం అందిందని తెలిపారు. పోలీస్ విభాగం వీటి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అన్ని విషయాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

**సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**
**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 11,64,000 (రూపాయలు పదకొండులక్షల అరవైనాలుగువేలు) విలువ గల 30 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందని తెలియజేశారు. పేదలకు సీఎంఆర్ పథకం వరం లాంటిదని, సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అర్హులైన పేదలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పోలీస్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గీత సింగ్ రాథోడ్, డైరెక్టర్లు మహమ్మద్ ఖదీర్, నరసింహారెడ్డి, శేఖర్ రెడ్డి, లింగయ్య, పార్వతమ్మ, తలారి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందాడ నాగిరెడ్డి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట యుఎస్ఎఫ్ఐ నాయకులు






**అక్షర విజేత సిద్ధిపేట**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అలాగే యుజిసి గైడ్లెన్స్ ను వ్యతిరేకిస్తూ జరిగిన ధర్నా కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడికందుల రవి, చంద్లాపురం మధు లు మాట్లాడుతూ భారతదేశంలో ప్రభుత్వ విద్యకు సమానంగా ప్రైవేటు విద్యకు ప్రాధాన్యమిస్తే దేశంలో ప్రభుత్వ విద్యకు తీవ్ర నష్టం జరుగుతుంది అలాగే ప్రభుత్వ విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యత, ప్రైవేటు విద్యా వ్యాపారాన్ని అరికట్టడం కూడా ప్రభుత్వాల బాధ్యత ఇది గుర్తు పెట్టుకొని విధానాలను రూపొందించాలి. కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అలాగే విద్యపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఉమ్మడి హక్కుగా ఉన్న దాన్ని కేవలం మా హక్కు అనే విధంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుంది దీనివల్ల రాష్ట్రాలకు ఉన్న స్వేచ్ఛకు భంగంకలిగే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే యూనివర్సిటీలలో కూడా వైస్ ఛాన్సర్ నియామకం లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సిఫారసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్, జిల్లా నాయకులు వికాస్, ప్రవీణ్, కరుణాకర్, జగన్, స్టెబిలిటీ కేంద్ర రాష్ట్ర నాయకులు మరియు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**అక్షర విజేత, రాయికల్:**

రాయికల్ పట్టణంలోని షాదీఖానా ముస్లిం కమ్యూనిటీ హాల్ లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ మాసం ముస్లిం సోదరులు పవిత్రతతో ఉపవాస దీక్ష కొనసాగిస్తూ, భగవంతుని ఆశీస్సులను పొందుతారని చెప్పారు. ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, జగిత్యాల నియోజకవర్గంలో మస్జిద్‌లు, షాదీఖానాలు, అశుర్‌ఖానాలు, ఖబరస్తాన్‌ల అభివృద్ధికి ఇప్పటికే నిధులు మంజూరు చేయటం జరిగిందని గుర్తు చేశారు. అలాగే, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో 40 శాతం డైట్ చార్జీలు పెంచి, నాణ్యమైన ఆహారం, వసతి కల్పన చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మత తేడా లేకుండా అందరి సంక్షేమానికి కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమాండ్లు, ప్యాక్స్ ఛైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మోహన్, నాయకులు ఇంతియాజ్, సొహెల్, బాబా, మూఖీమ్, కౌన్సిలర్లు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం జుమ్మాత్తుల్ విధా సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

రంజాన్ మాసం చివరి శుక్రవారం జుమ్మాత్తుల్ విధా సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలో గల కచ్చియా మసీద్ నందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య ,ఐ.పీ.ఎస్., పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రంజాన్ మాసం చివరి శుక్రవారం ( జుమత్తుల్ విధా) అయినందున ముస్లిం సోదరులందరూ నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నమాజ్ కార్యక్రమ%శీ% నికి పోలీస్ కమిషనర్ ఎలాంటి అడ్డంకులు లేకుండా సజావుగా సాఫీగా జరిగే విధంగా అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు గాంధీ చౌక్, కిషన్ గంజ్, మార్కెట్ క్లాక్ టవర్, నెహ్రూ పార్క్ చౌరస్తా తదితర ప్రాంతాలను ఫుట్ మార్చ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలు, పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా, సోదర భావంతో మెలిగి, అందరూ వారి, వారి కుటుంబసభ్యులతో సుఖ సంతోషములతో పండగలు జరుపుకుని సమాజంలో శాంతి స్థావనకు అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏ.సి.పి రాజ వెంకట్ రెడ్డి, టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి, ట్రాఫిక్ సి ఐ ప్రసాద్ , ఎస్.ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఆర్సీటీసీ ద్వారా 9న భారత్ గౌరవ్ ప్రత్యేక టూరిస్ట్ రైలు ద్వారా0 సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర ప్రారంభం




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

ఏప్రిల్ 9న ఐఆర్సీటీసీ సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర ప్రారంభమవుతుందని టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డిఎస్టీపీ కిశోర్ తెలిపారు. ఏడు జ్యోతిర్లింగ దర్శన యాత్ర సికింద్రాబాద్ ఐఆర్సిటిసి ప్రత్యేక టూరిస్ట్ ప్యాకేజీ తో భారత్ గౌరవ్ ప్రత్యేక టూరిస్ట్ రైలు ప్రారంభమవుతుందని అన్నారు. ఏప్రిల్ 9న ఐఆర్సీటీసీ సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర సికింద్రాబాద్, నిజామాబాదు మీదుగా ఉజ్జయినికి వెళుతుందని తెలిపారు. ఏప్రిల్ 9 ఉదయం 7గంటలకు నిజామాబాదు రైల్వే స్టేషన్ లో ఆగుతుందన్నారు. ఏడు జ్యోతిర్లింగాల దర్శనాలు ఉంటాయన్నారు. ఉజ్జయిని, మహాకాళేశ్వర్, ద్వారకా నాగేశ్వర్, సోమనాథ్, భీమశంకర్, త్రయంబకేశ్వర్, గృశ్నేశ్వర్, జ్యోతిర్లింగాలను సందర్శన చేస్తారని తెలిపారు. ఈ యాత్రలో అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, రవాణా హోటల్ గదులతో కలిపి, ట్రావెల్ ఇన్సూరెన్స్ తో పాటు, ప్రతి కోచ్ లో సెక్యూరిటీ గార్డ్, టూర్ గైడ్ అందుబాటులో ఉంటారని తెలిపారు. కన్ఫామ్ బెర్తులతో టికెట్ ప్రారంభ ధర ? 20980/-ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నిజామాబాద్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు ఐఆర్టిసి వెబ్ సైట్ లేదా 970136 0701, 9281030711, 92810 030712 సంప్రదించాలని వారు కోరారు.

## మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా పదవి విరమణ కార్యక్రమం



**అక్షర విజేత సిద్ధిపేట**

గత 30 సంవత్సరాలుగా పై బడి పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తూ 31 తారీకు-03 నెల-2025 రోజున పదవీ విరమణ పొందనున్న పోతుల లింగం,,పి హెచ్ డబ్ల్యుగ్యాదరి కిషన్ వాచ్ మెన్,,పొనమల్ల కళావతి పి హెచ్ డబ్ల్యు

లకు కమిషనర్ అశ్రిత్ కుమార్ వారు పురపాలక సంఘానికి చేసిన కృషికి గుర్తు చేస్తూ వారిని శాలువాతో సన్మానించి జ్ఞాపికగా వారికి చిత్ర పటాలను అందచేయటం జరిగింది.

## నాగపూర్‌లో పశు వైద్య శిబిరం



**అక్షర విజేత, మోర్తాడ్ :**

కమ్మర్ పల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య శుక్రవారం ప్రారంభించారు. పశు వైద్య సిబ్బంది సహకారంతో గ్రామంలోని పాడి పశువులకు సంబంధించిన వైద్య సేవలతో పాటు ఉచిత మందులతో చికిత్సలు అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మార్కెట్ కమిటీ పరిధిలోని అన్ని గ్రామాలలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు. పశు వైద్య శిబిరాన్ని పాడి రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకేట్ రవి ఏఎంసి వైస్ చైర్మన్ బుచ్చన్న డైరెక్టర్ మహిపాల్ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ రాజు పశు వైద్య సిబ్బంది చిత్ర సాయి స్వప్న మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శని అమావాస్య పురస్కరించుకొని ముస్తాబవుతున్న ఎన్కతల శనీశ్వర ఆలయం

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి ఆలయం శని అమావాస్య సందర్భంగా వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామంలో గల శనీశ్వర ఆలయం ఉంది. శంకర్ భారత్ మహారాజ్ తన స్వహస్తాలతో సప్త మందిరాలు సప్త వృక్షాలు నవగ్రహాలు శనీశ్వర ఆలయంతో పాటు ఇతర ఆలయాలు ఎన్నో శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో ఉన్నాయి. శ్రీ శనీశ్వర స్వామికి శని అమావాస్య శని త్రయోదశి రోజున నల్లని నువ్వుల నూనె నల్లని గుడ్డలతో తైలాభిషేకాలు చేస్తే మానవునికి పట్టిన శని తొలగిపోతుందని భక్తుల నమ్మకం. శని అమావాస్య శని త్రయోదశి శనీశ్వరునికి అతి ప్రీతి అయిన రోజు కావున శని అమావాస్య సందర్భంగా మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలోని వివిధ జిల్లాల ప్రజలు వేలాదిగా తరలి వస్తారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఈవో నరేందర్ అన్నదాన కార్యక్రమం త్రాగునీటి వసతి ఉచిత వైద్య శిబిరం రవాణా సౌకర్యం కొరకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ శంకరపల్లి సంగారెడ్డి మోమిన్ పేట నుండి స్పెషల్ బస్సుల సౌకర్యం ఉంటుందని దేవాదాయ శాఖ ప్రత్యేక అధికారి నరేందర్ తెలిపారు. ఉదయం తెల్లవారుజామునుండే భక్తులు పాల్గొని సామూహిక తైలాభిషేకంలో పాలు పంచుకోవాలని ఆయన సూచించారు.

## కోటగుళ్ళలోఆలయధర్మకర్త అట్లూరివెంకటలక్ష్మినరసింహారావుపూజలు



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలోనికాకతీయుల కళాక్షేత్రం శ్రీభవానిసహితగణ పేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం మాస శివరాత్రిపర్వదినాన్నిపురస్కరించుకొని ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మి నరసింహారావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు ,పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



### తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి

**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండలం పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బుధవారం నిర్వహించిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడానికి సమయం సరిపోతుందన్నారు. రాష్ట్రంలో తాగు సాగు నీరందక రైతాంగం ఇబ్బంది పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు చట్టసభల్లో ప్రభుత్వాన్ని నిలదీశారని ఆమె అన్నారు. రాష్ట్రంలో విద్యారంగం నిర్వీర్యమైందని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కీర్తి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను ప్రస్తావించడంలో విఫలమైందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం తిరిగి కాంగ్రెస్ బిఆర్ఎస్ పై ఆరోపణలు చేయడం జరిగిందే తప్ప ప్రజా సమస్యలను ప్రస్తావించడంలో రెండుపార్టీలువిఫలమయ్యాయని అన్నారు. చట్టసభల సమయం వృధా అవ్వడం తప్ప ప్రజా సమస్యలపై చర్చించిన పాపాన పోలేదన్నారు. అదేవిధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడంలో విఫలమయ్యారని మొక్కుబడిగా కొన్ని విషయాలు మాత్రమే అసెంబ్లీలో ప్రస్తావించారని కీర్తి రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా మండలంలోని గాంధీ నగర్ లో ఇండస్ట్రియల్ కార్యులర్ కోసం శిలాఫలకం వేసి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రసాద్ రావు, గణపురం మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు,రేగొండ మండల మాజీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యల రామ్ చందర్ రావు, నాయకులు మంద మహేష్, ప్రవీణ్, రాజు, విప్లవ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి





**అక్షర విజేత సిద్దిపేట**

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో యాసంగి వరిధన్య కొనుగోలు ప్రక్రియకి సంబంధించి అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 419 వరి ధాన్య కేంద్రాలలో తాలు తీసే యంత్రాలు, తేమశాతం కొలిచే యంత్రాలు,కాంటాలు,టార్పాలిన్ కవర్లు,గన్నిబ్యాగులు, తాగునీటి వసతి, ఎలక్ట్రిసిటీ సౌకర్యం ఇతరత్రా అన్ని సౌకర్యాలను సమకూర్చుకొని ఆయా ప్రాంతాలలో వరి కోత జరుగుతున్న క్రమంగా ఏప్రిల్ మొదటి వారం నుండి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. ఈ యాసంగిలో 419 అన్ని కేంద్రాల్లో సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొడ్డు రకం కాకుండా సన్న రకం ధాన్యాలను కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో దొడ్డు రకం సన్నరకం ఎన్ని ఎకరాల్లో వేశారు? ఏప్పుడు హార్వెస్టింగ్ చేస్తారనే విషయాలకై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. తేమశాతం రాగానే వెంటనే గన్ని లలో లోడ్ చేసి వివిధ గోదాములకు తరలించేందుకు సరిపడినన్నీ లారీలను అందుబాటులో ఉంచుకోవాలని ట్రాన్స్పోర్ట్ కాంటాక్ట్ లకు తెలిపారు. కేంద్రాల్లో ఎలాంటి ఇల్లీగల్ యాక్టివిటీస్ జరగకుండా చూసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. అన్ని కేంద్రాలలో కాంటాలను చెక్ చేయాలని లీగల్ మెథడ్ మెథడాలజీ అధికారులకు తెలిపారు.అకాల వర్షాలు మరియు రాళ్ల వానలు బారిన పడకుండా కేంద్రాలలో తేమశాతంరాగానే వెంటనే లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని మరియు సెంటర్ అధికారులకు వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేస్తే రెండు నుంచిమూడు రోజుల్లోపు రైతుల అకౌంట్లోడబ్బులు జమవుతాయని తెలిపారు. జిల్లాలో బ్యాంకులలో ధాన్యం కొనుగోలు డబ్బులు జమలో ఇతరత్రా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఎల్డీఎం కి తెలిపారు.

క్రితం లాగానే రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి సహకరించాలని ఎలాంటి జాప్యం చేయకుండా చూసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అందరు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా సివిల్ సప్లై అధకారి తనుజ, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, ఆర్డీవోలు సదానందం,రామ్మూర్తి,చంద్రకళ,ఏసీపీలు మధు, పురుషోత్తం, సతీష్, ఎల్ డి ఎం హరిబాబు, డి ఎం మార్కెటింగ్ నాగరాజు, డి ఏ ఓ రాధిక, ఇతర శాఖల అధికారులు, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

### సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులు అని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆర్యవైశ్యులు మరిన్ని సేవలు చేస్తూ రాజకీయాల్లో రాణించాలని కోరుకుంటూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, వహీద్, కాంగ్రెస్ నాయకులు సమీర్, నక్క రాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, నంగునూరి సత్యనారాయణ,గోలి సంతోష్,గంగిశెట్టి వెంకటేశం,నేతి శ్రీనివాస్,ఉప్పల మెట్టయ్య, అత్తెల్లి శ్రీనివాస్,కైలాస ప్రభాకర్, ఉప్పల కృష్ణమూర్తి,ఎర్రం శ్రీనివాస్,గౌరీ శంకర్, సిద్ధి నవీన్, ఉమేష్, కైలాస ప్రశాంత్,రాము,గంగాధర్, శ్రీహరి, గంగ రమేష్,శంకరయ్య,ఆర్యవైశ్య నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్థితిలో చిన్నారుల మరణం

**అక్షర విజేత పటాన్చెరు**

విష ఆహారం తిని ముగ్గురు చిన్నారులు మృతి చెందారు, ప్రమాదమా లేక హత్య ? అనే కోణంలో వివరాలు సేకరిస్తున్న పోలీస్ లు - క్లూస్ టీం. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో గురువారం రాత్రి జరిగిన విషాదకరమైన సంఘటన-చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా మెడకపల్లి గ్రామం- తాలకొండపల్లి- మండలంకి చెందిన అవురిజింతల చెన్నయ్య గత కొంతకాలంగా కుటుంబంతో కలిసి సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు,బతుకుదెరువు కోసం ,అమీన్ పూర్ ప్రాంతంలో నివసిస్తూ అతను వాటర్ ట్యాంకర్ నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు, చెన్నయ్య భార్య రజిత (అలియాస్ లావణ్య )కు ముగ్గురు పిల్లలు సాయి కృష్ణ (12) మధుప్రియ (10) గౌతమ్ (8) ఉన్నారు, గురువారం రాత్రి 9 గంటల సమయంలో కుటుంబం -పిల్లలతో సహా కలిసి భోజనం చేశారు. ముగ్గురు పిల్లలు- తల్లి రాజిత -పెరుగు అన్నం తిన్నారు, తండ్రి మాత్రం పప్పు వేసుకుని తిని ఆ తర్వాత చెన్నయ్య వాటర్ ట్యాంకర్ తో చందానగర్ కు నీటి సరఫరా కోసం వెళ్లి తిరిగి రాత్రి 11 గంటల సమయానికి ఇంటికి వచ్చాడు, భార్య రజిత తలుపులు తీసింది,అప్పటికే పిల్లలు నిద్రపోతున్నారు, అని అతనికి భార్య చెప్పింది,అయితే రాత్రి మూడు గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఒక్కసారిగా కేకలు వేసింది. వెంటనే చెన్నయ్య పక్కింటి వాళ్ళ సహాయంతో తన భార్యను బీరంగూడలోని పనేషియా ఆసుపత్రికి తరలించారు, ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని డాక్టర్లు వెల్లడించారు, ఇంట్లో నిద్రిస్తున్న ముగ్గురు చిన్నారులను తండ్రి వచ్చి పరిశీలించగా ముగ్గురు మృతి చెందారు, ముగ్గురు చిన్నారులు ఎలా మృతి చెందారు అని గుండెలు పగిలేలా ఏడ్చి ఏడ్చి కన్నీరు పెట్టుకున్న చెన్నయ్య, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు, క్లూస్ టీమ్ చేరుకొని మీరు తినే ఆహారంలో ఎవరైనా విషయం కలిపారా ,లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా- అనే కోణంలో- పోలీసులు- దర్యాప్తు చేపట్టారు,సంఘటన స్థలాన్ని కి అమీన్ పూర్ సిఐ నరేష్, ఎస్సైలు విజయరావు, సోమేశ్వరి తన సిబ్బందితో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు, రజిత భర్త చెన్నయ్య -ను పోలీసులు విచారించారు, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన అమీన్ పూర్ పోలీసులు, మృతదేహాలను



పోస్టుమార్టం కు పటాన్ చేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,

# కృష్ణ తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం




**అక్షర విజేత కృష్ణ**

వివిధ పనుల నిమిత్తం ఆఫీస్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం కృష్ణ మండల తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. తహశీల్దార్ వెంకటేష్ రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించి నీటిని పంపిణీ చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా మంచినీటి కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు అల్లాడవద్దనే ఆలోచనతోనే దాన్ని ఏర్పాటు చేశామనని, చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 07 మందికి రూ.11,500/- వేల రూపాయల జరిమానా

**అక్షర విజేత సిద్ధిపేట**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా,ఎం పీ డీ వో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారి పై వాహనాలు తనిఖీ చేయగా, 07 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచ గా విచారణ చేసి 07 మందికి ? 11,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్,మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలునడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అగ్నివిర్ కు ఎంపిక

**అక్షర విజేత కృష్ణ**

కృష్ణ మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన శ్రీమతి ఎర్ర నర్సమ్మ, తాయప్పగారి కుమారుడు రమేష్ నిన్న వెలువడిన అగ్నివీర్ (ఆర్మీ )ఫలితలో ఆర్మీ జాబ్ కు సెలెక్ట్ కావడం జరిగింది అని తల్లిదండ్రులకు,రమేష్ కు శాలువా తో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, సోమశేకర్ గౌడ్, చంద్రశేఖర్,కృష్ణయ్య, జి శ్రీనివాసులు,కుర్వ బాలరాజు, రాజు,ఆంజనేయులు, తాయప్ప, యూవకులు కలిసి సన్మానించారు యూవకులు కూడా రమేష్ ను ఆదర్శంగా తీసుకుని ఇంకా మంచి చదువులు చదవాలని కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురులందరికీ గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని వారు తెలిపారు

# మాయమాటలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వం

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు స్వామి

**అక్షర విజేత గజ్వేల్:**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు తమ పంటలు తామే కాల్చుకునే పరిస్థితి వచ్చిందని తిగుల్ నర్సాపూర్ గ్రామ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు స్వామి అన్నారు. హామీల పేరుతో రైతులకు కాంగ్రెస్? ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలని మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ పై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని స్వామి ఫైరయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని పైగా రైతు బంధు మింగిన రాబందు ముఖ్యమంత్రి రేవంత్ అని మండిప డ్డారు. గత బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ నీరు రెండు అంతస్థుల వరకు నీటి సరఫరా అవుతే ఇప్పుడు ప్రజలకు సరిపడినన్ని నీటి సరఫరా కూడా జరగడం లేదని పైగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం కోత విధించిందని ఆరోపించారు. గత కేసీఆర్ పాలనలో గజ్వేల్ నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారనిఅన్నారు. గజ్వేల్ కి రైలు, రేక్ పాయింట్, అద్వితీయమైన ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఎడ్యుకేషన్ హబ్, నాలుగు వరసల రోడ్లు, మహతి ఆడిటోరియం, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, పాండవులచెరువు, హార్టీకల్చర్ మరియు అగ్రికల్చరల్ యూనివ ర్శిటీ, గజ్వేల్ రింగురోడ్డు ఇలా చెప్పుకుంటూ పోతే వేలకోట్లతో కేసీఆర్ గజ్వేల్ ని అభివృద్ధి చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గజ్వేల్ లోప్రారంభించిన దాదాపు రూ.181 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నిలుపుదల చేశారని ఆరోపించారు.అధికారంలోకి వచ్చి 17 నెలల పాలనలో గజ్వేల్ లోఒక్కరూపాయి పని కూడా చేయలేదన్నారు. గత కేసీఆర్ పాలనలో మల్లన్నసాగర్ భునిర్వాసితులకు రూ.1260కోట్ల రూపాయలను ఇచ్చామని, 90 శాతం వాళ్ల సమస్యలను పరిష్కరించామని అన్నారు. ఒక 5 నుంచి 10శాతం వరకు న్యాయం చేయాల్సి ఉందని అందుకురూ.200 కోట్ల వరకు నిధులు విడుదల చేస్తే సరిపోతుందని అన్నారు. ఆనాడు మల్లన్నసాగర్ నిర్వాసితులపక్షాన రేవంత్ రెడ్డి చేసిన దీక్ష నాటకమా.. లేదా నిజమా అని ప్రశ్నించారు. నిజమైతే అధికారంలో

ఉన్నది మీరే కాబట్టి ఎందుకు వారికి న్యాయం చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నాలకు అనుమతించడం లేదు. పోలీసులు ఆశా కార్యకర్తలను సొమ్మసిల్లేలా కొట్టారు. గతంలో సర్వశిక్షా సిబ్బంది సమ్మెను సర్కార్ అణిచివేసింది. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం చేతులెత్తేసింది. మాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లే ఎక్కువ. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న వారు పైడబ్బులు చెల్లిస్తే, మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఆరునెలలైనా వారికి మాఫీ చేయడం లేదు. దేవుళ్లమీద ఒట్టుపెట్టి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రైతులను మోసం చేశారు. రాష్ట్రంలో అక్కాచెల్లెళ్లు, నిరుద్యోగులు, రైతులు ఆసరా పింఛనుదారులు దగాపడ్డారు. ఈ విషయమై అసెంబ్లీలో అడిగితే ప్రతిదాడులు చేస్తున్నారు తప్పితే సమాధానాలు ఇవ్వడం లేదు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా ఎత్తేశారు. రుణమాఫీ, రైతు భరోసాపై రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలిఅని చెప్పారు.

వానాకాలం రైతుభరోసా ఎగ్గొట్టారు. యాసంగికి ఊరించి, ఊరించి వేస్తున్నారు. బడా కాంట్రాక్టర్లకు మాత్రం రూ.14 వేల కోట్ల బిల్లులు ఇచ్చారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు డబ్బులివ్వమంటే ఉండవు 25వ తేదీ వచ్చినా అంగన్వాడీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేదు. డబ్బుల్లేవంటున్న ప్రభుత్వం రూ.20 వేల కోట్లతో హెచ్ఎండీఏలో రూ.15 వేల కోట్లతో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, రూ.7 వేల కోట్లతో జీహెచ్ఎంసీలో టెండర్లు ఎలా పిలుస్తోంది.ఫ్యూచర్ సిటీ పేరు మీద సీఎం అత్తగారి గ్రామమైన ఆమనగల్లుకు రూ.5వేల కోట్లతో 10 లేన్ల రోడ్డు ఎలా వేస్తున్నారు. సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ వెంట పడతాం. రైతుల పక్షాన నిలదీస్తూనే ఉంటాం అని స్వామి స్పష్టం చేశారు.

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు దాతల విరాళాలు



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఉద్దేశంతో గణపురం మండల కేంద్రానికి చెందిన అశోక్ ఫోటోగ్రఫీ నిర్వాహకులు దండగుల అశోక్ 50 కేజీల బియ్యాన్ని, కర్షక్ ఫర్టిలైజర్ నిర్వాహకులుదేసు ప్రదీప్ 100 కేజీల బియ్యాన్ని, హరిహర దస్తావేజ లేఖరి నిర్వాహకులు తాళ్లపల్లి పావని నిరంజన్ గౌడ్,దాము కిరాణం నిర్వాహకులు 10 లీటర్ల వంటనూనెను అదేవిధంగా ఆలయ అభివృద్ధిలో భాగంగాకీర్తిశేషులు గాజర్ల రఘుపతిజ్ఞాపకార్థం వారి కుమారుడు గాజర్ల రాజు చింటూ 5.116 రూపాయలు ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు అందజేయడం జరిగింది. అదేవిధంగా దండగుల అశోక్ మాట్లాడుతూ గణపురం మండలకేంద్రంలోనిరామాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకి నా వంతుగా స్వామివారికి పూలమాలను తీసుకుంటానని చెప్పారు.ఆలయ అభివృద్ధికి భక్తులు అధిక సంఖ్యలో విరాళాలను అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులోనే కాకుండా సామాజిక సేవలో ముందుండాలి







**అక్షర విజేత: చిగురుమామిడి:**

విద్యార్థులకు చదువే ప్రపంచం కాదు సేవ కుడా ఒక ప్రపంచంగా ఉండాలి,సమాజ సేవా కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపోందిచ్చుకోవచ్చని ఎన్ఎస్ఎస్ శీతాకాల శిభిరం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ ఖాజా మొయినొద్దీన్,లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,జర్నలిస్ట్ గాథె రఘునాథ్ రెడ్డి,సామాజిక వేత్త గవ్వ వంశీధర్ రెడ్డి లు అన్నారు .కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో వాగేశ్వరి మహిళా డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిభిరం శుక్రవారం నాలుగవ రోజు గ్రామంలో వాలంటీర్లు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు,ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతీ ఒకరు కృషి చేయాలనీ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.గ్రామంలో పలు కాలనీల్లో ప్లాస్టిక్ ను శుభ్రం చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చదువుతో పాటు సామజిక సేవా కార్యమాలు చేస్తే దేశాన్ని వృద్ధి చేసుకోవచ్చు,నా కోసం కాదు మీ కోసమే అనే నినాదం వలన దేశ సేవ చేసే భాగ్యం కలుగుతుందని,తల్లిదండ్రుల అడుగు జాడల్లో నడుస్తూ జాతీయ సమైక్యతను చాటాలి.ఒక్క వాలంటీర్ ఒక్క మొక్కను నాటితే వన రక్షణ పెరుగుతుందని తెలిపారు.విద్యార్థులు వాలంటీర్లుగా క్రమశిక్షణ కలిగి,ఉన్నత లక్ష్యాల వైపు గమ్యాన్ని కొనసాగించాలన్నారు.విద్యార్థులు ఉద్యోగాలకు సిద్ధంగా అవుతూనే స్కిల్స్ నేర్చుకోవాలి,సామజిక స్పృహతో సేవా గుణం అలవరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సిహెచ్ రమణాచారి,గ్రామ పంచాయతీ కార్యదర్శి బి సంపత్,డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,ప్రణధి పౌండషన్ సభ్యులు బోయిని ఒశీకృష్ణ,ప్రశాంత్, నవీన్,రాణప్రతాప్ సింగ్,హరీష్, భాను,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,వాగేశ్వరి కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు చేసిన సేవ చిరస్థాయిగా నిలుస్తుంది

### డిసిసిబి డైరెక్టర్, మేకవనం పల్లి పిఎసిఎస్ చైర్మన్ పి .అంజిరెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు చేసిన సేవ చిరస్థాయిగా నిలిచిపోతుందని డిసిసిబి డైరెక్టర్, మేక వనం పల్లి పిఎసిఎస్ చైర్మన్ పి అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మేక వనం పల్లి సహకార సంఘంలో సీఈవోగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణయ్య పదవి విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి అంజిరెడ్డి మాట్లాడుతూ, మేక వనం పల్లి సహకార సంఘం మొదటి స్థానానికి తీసుకురావడానికి బాలకృష్ణయ్య ఆహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. బాలకృష్ణయ్య రైతులకు చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. పదవి విరమణ పొందిన బాలకృష్ణయ్య ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. పదవి విరమణ పొందిన బాలకృష్ణయను పిఎసిఎస్ సంఘ సభ్యులు పాలకవర్గం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వినయ్ కుమార్, సిబ్బంది జహంగీర్, యాదయ్య, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఒకరి అరెస్టు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ నగరం ఖానాపూర్ గ్రామంలోని జన్నపల్లి రోడ్డులో రైల్వేగేట్ వద్ద మాలపల్లి ప్రాంతానికి చెందిన సోహెబ్ ఖాన్ అనే యువకుడు అక్రమంగా 2100 గ్రాముల ఎండు గంజాయి రవాణా చేస్తుండగా పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ నిజామాబాద్ సి ఐ సి హెచ్ విలాస్ తెలిపారు. డిఐపీఓ నిజామాబాదు ఆదేశాల మేరకు, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ నిజామాబాద్ సి ఐ సి హెచ్ విలాస్, ఎస్ ఐ సింధు ఆధ్వర్యంలో ఖచ్చితమైన సమాచారం మేరకు నిజామాబాద్ రూరల్ ఖానాపూర్ గ్రామంలోని జన్నపల్లి రోడ్డులో రైల్వేగేట్ వద్ద మాలపల్లి ప్రాంతానికి చెందిన సోహెబ్ ఖాన్ వద్ద అక్రమంగా రవణ చేస్తున్న 2.1 గ్రాముల గంజాయినీ, ద్విచక్రవాహనాన్ని, మొబైల్ సీజ్ చేశారు. తదుపరి చర్యల నిమిత్తం నేరస్తుణ్ణి అరెస్ట్ చేసి ఎస్.హెచ్.ఓ నిజామాబాద్ నందు అప్పజెప్పారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీ.ఐ విలాస్ కుమార్, ఎస్ ఐ సింధు, సిబ్బంది కిరణ్ కుమార్, గోపి, నర్సయ్య చారీ, నీలీరాజు, సాగర్రావు, సుధీర్, దశ పాల్గొన్నారు.

## అక్కన్నపేట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ నిర్మాణానికి 1.5 కోట్లు మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన హుస్నాబాద్ ప్రజలు

అక్షర విజేత సిద్ధిపేట

హుస్నాబాద్ నియోజక వర్గంలోనీ అక్కన్న పేట్ మండల పరిషత్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి 1.5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ గ్రామ అభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తో అక్కన్నపేట నూతన మండల పరిషత్ కార్యాలయం మంజూరు కావడం పట్ల హుస్నాబాద్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రెండు రోజుల క్రితం శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి హుస్నాబాద్ కి రావడం, తాజాగా అక్కన్నపేట మండల పరిషత్ కార్యాలయానికి నూతన భవనాన్ని నిధులు మంజూరు కావడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుస్నాబాద్ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ దళిత నేతలు

అక్షర విజేత: చిగురుమామిడి:



హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నీ చిగురుమామిడి మండల దళిత సంఘ నాయకుల మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేందుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపి మంత్రిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చిగురుమామిడి మండల అధ్యక్షులు అందే మేకల పరశురాములు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందే సురేష్, సుందరగిరి,రేకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, గాదపాక సునీల్, ముల్కనూర్ మాజీ ఉప సర్పంచ్ సాంబారి బాబు మండల జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మిట్టపల్లి ఆదర్శ్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల రమేష్ మండల నాయకులు రామంచ కాత తిరుపతి తదితరులు ఉన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు కేటాయించాలి



రైతు ఉత్పత్తిదారుల సంఘాలకూ వడ్లు కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని రైతులకు లబ్ధి చేకురుతుందని నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు దినేష్ కులచారి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అతను కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిజామాబాద్ జిల్లాలో వడ్ల కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి, రైతులకు న్యాయమైన ధర లభించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఎంతో క్రియాశీలంగా వ్యవహరిస్తూ, గతంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాయని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా వడ్లు కొనుగోలు చేయడం వల్ల రైతులకు న్యాయమైన ధర లభించడంతో పాటు, కడత, తాలు, తరుగు, కమిషన్, మధ్యవర్తుల జోక్యం వంటి సమస్యలు లేకుండా నేరుగా రైతులకు లాభం పొందగలిగారని పేర్కొన్నారు

రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను రైస్ మిల్లర్లకు తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మిల్లర్లు కడత, తాలు, తరుగు, కమిషన్ పేరుతో రైతులకు ఎంతో నష్టాన్ని కలిగిస్తున్నారని, ఈ సమస్యను పరిష్కరించేందుకు, గతంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను నిర్వహించడం రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందని అన్నారు. రైతులకు ఎలాంటి నష్టం రాకుండా, వారికి తగిన మద్దతు ధర అందించేందుకు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతను అప్పగించాలని రైతుల నుండి పెద్ద ఎత్తున కోరుతున్నా రని అన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...





అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో రంజాన్ మాసం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అంటేనే భిన్న మతాలు, కులాలు, వర్గాల కలయిక అని, మతసామరస్యం భారతీయత లక్ష్యమని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను చేస్తున్న ముస్లిం సోదరులందరిపై అల్లా ఆశీస్సులు ఉండాలని అన్నారు. పండగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహదం చేస్తున్నాయని, పండగ అనేది ఏ మతానికి సంబంధించినది అయినా సరే.. దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుందని అన్నారు. పండగ అనేది మానవాళికి హితాన్ని బోధిస్తుందని ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రంజాన్ పండుగ" సైతం ఇదే హితాన్ని అందిస్తుందని అన్నారు. రాబోయే రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, పొద్దు పొడుపు లింగారెడ్డి, రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, డైరెక్టర్లు మర్రి కృష్ణ, కత్తి శంకర్, నాయకులు దారం రామచంద్రం, మేకల గణేష్, వేల్పుల దేవస్వామి, భీమరాజు కనకరాజు, మర్రి లక్ష్మణ్, దేవుడు మల్లేశం, చిలుక భూమేష్, పొంచెట్టి తిరుపతి మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందించాలి

### జిల్లా ఎస్పీ మహేష్ బి గితే...
### చందుర్తి, రుద్రంగి పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన జిల్లా ఎస్పీ






అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అన్నారు. శుక్రవారం చందుర్తి సర్కిల్ కార్యాలయం, చందుర్తి, రుద్రంగి పోలీస్ స్టేషన్లతో పాటుగా రుద్రంగి మానాల చెక్ పోస్ట్, లింగంపేట గ్రామ శివారులో ఉన్న పోలీస్ అమరవీరుల స్థూపాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ల పరిసరాలు, సిబ్బంది పని తీరు, సర్కిల్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ



మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, అక్రమ బెట్టింగ్, గేమింగ్ యాప్స్ వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించాలని, గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేసుకోని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ల పరిధిలో ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనల తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు అశోక్, అంజయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...**
**లా అండ్ ఎన్ఫోర్స్ మెంట్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ**







**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల, విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధాబాయి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మామడ లో జై బాపు జై భీమ్ - జై సంవిదాన్ మండల కార్యాచరణ కార్యక్రమం




**అక్షరవిజేత మామడ:**

మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జిగా పాల్దే అనిల్ పాల్గొన్నారు.ముందుగా సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇందులో మండల కాంగ్రెస్ ఏనుగు లింగారెడ్డి. పడాల శ్రీనివాస్,రఫీ. సంతోష్,జై సింగ్.బాపయ్య,గంగారెడ్డి లింగారెడ్డి లింగన్న నర్సారెడ్డి వికాస్ రెడ్డి తిరుమల్ కర్ణాకర్ రెడ్డిపార్టీ కార్యకర్తలు ఉన్నారు.




# రసులాబాద్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో డ్రెస్ కోడ్ పంపిణీ

**అక్షర విజేత, కొమురవెల్లి:**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసలాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ గతంలో కొమురవెల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో ఆర్ఐ గా పనిచేసిన రాయనాల సంజీవులు ని మా స్కూలుకు ఏదన్నా సహాయం అందించమని అడగగా వారు వెంటనే స్పందించి శుక్రవారం రోజు వాళ్ల కూతురు రాయనాల సోనాక్షి పుట్టినరోజు సందర్భంగా మా గ్రామ స్కూల్ విద్యార్థులకు మరియు అంగన్వాడి విద్యార్థులకు 40 వాలీబాల్ క్రీడాకారులకు 12 యూనిఫామ్స్ (డ్రెస్ కోడ్) ఇవ్వడం జరిగింది స్కూల్ పిల్లలకు పండ్లు కేక్ చాక్లెట్స్ కూడా ఇచ్చారు అడిగిన వెంటనే మాకు సహకరించినందుకు వారికి వారి కుటుంబానికి మా గ్రామ తరఫున స్కూలు తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం వారి కూతురు సోనాక్షికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతు వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వాళ్ళ కుటుంబానికి ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నా. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ పచ్చిమట్ల స్వామి గౌడ్, స్కూల్ హెచ్ఎమ్ సుప్రజ, టీచర్ రమేష్, అంగన్వాడి టీచర్ భారతి, గ్రామ పెద్దలు శ్రీనివాస్, అబ్దుల్లా, మల్లేశం, రమేష, బాబు, భానుచందర్,



విష్ణు, రాజు, అనిల్, నరేష్, నాగరాజు, సంతోష్, స్వామి చింటూ, స్వామి, యువకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మండల అధికారులు



**అక్షర విజేత నందిపేట్ :**

ఈ రోజు నందిపేట్ మండల కేంద్రంలో ని మైనార్టీ ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మండల్ అధికారులు ఎండీఓ శ్రీనివాసరావు,డీటీ వసంత్ రావు,మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ పాల్గొని వారికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇసుబ్,జమీల్,హైమద్,కదిర్,అఫ్జల్,నాయకుకులు బైండ్ల ప్రశాంత్, పీరాజీ నాగరాజు,హరీష్,లింగం, సుధాకర్ గౌడ్, డిష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మాగనూరు ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యేనే

**గత ప్రభుత్వ హాయంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగినా వంట ఏజెన్సీని రద్దు చేయలేదు**
**గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కాగితాలకే పరిమితం**
**కాంగ్రెస్ పాలనలో పట్టాలెక్కిస్తున్నామన్న నేతలు**

**అక్షర విజేత... నారాయణపేట/ మక్తల్**

మాగనూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. మాగనూర్ ఫుడ్ పాయిజన్ ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అని, గత ప్రభుత్వ హయాంలోనే ఫుడ్ పాయిజనింగ్ జరిగినా అప్పుడే వంట కాంట్రాక్ట్ వ్యక్తులపై చర్యలు తీసుకోలేదని, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అప్పుడే సదరు కాంట్రాక్టర్ ను తొలగించాలని నిరసన తెలిపినట్టు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ పునరావృతం అయ్యేది కాదని అన్నారు.

ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆగమేఘాల మీద స్పందించి విద్యార్థులను ఆసుపత్రికి తరలించి సరైన చికిత్స అందించారని, ఈ ఘటనను రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. ఇక అభివృద్ధి విషయానికి వస్తే గత 20 ఏళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగనందునే... స్థానికుడైన వాకిటి శ్రీహరిని ప్రజలు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని అన్నారు. గతంలో అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమైందని, వారి హయాంలో ఎందుకు సంగంబండ బండరాయి పగలగొట్టలేదని, వంద పడకల ఆసుపత్రి ఎందుకు నిర్మించలేదని, మక్తల్ లో కోర్టు ఎందుకు ప్రారంభం కాలేకపోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాగితాలకే పరిమితమైన అభివృద్ధిని తాము పట్టాలెక్కిస్తున్నామని, గత ప్రభుత్వంలో చేసినట్టుగా కేవలం శంకుస్థాపనకే పరిమితం కాబోమని, అన్నిటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. గత 20 ఏళ్లుగా వారికి నర్వలో జూనియర్ కాలేజ్ ప్రారంభించాలని ఎందుకు అనిపించలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్వ జూనియర్ కాలేజీ అనుమతులు వచ్చి త్వరలో ప్రారంభం కానుందాని తెలిపారు. డయాలసిస్ సెంటర్ సైతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అందుబాటులోకి వచ్చినా.. మక్తల్ లో మాత్రం ఏర్పాటు కాలేదని, కాంగ్రెస్ పాలనలోనే మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించుకున్నామని, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటులో జాప్యం జరిగిందని కేవలం 15 రోజుల్లో అన్ని పూర్తి చేసి డయాలసిస్ సెంటర్ సేవలను మక్తల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. ఇక మాగనూరు మండలం అచ్చంపేట, కృష్ణ మండలం గురజాల్ ఇలాంటి ఎన్నో గ్రామాలకు గత 20 ఏళ్లలో కనీసం బీటీ రోడ్లు వేయలేకపోయారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా గ్రామాలకు బీటీ రోడ్లు అనుమతులు వచ్చి వారికి రవాణా సౌకర్యం సాలభ్యం గా మారుతోందని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నిలువురాళ్లకు యునెస్కో గుర్తింపు దిశగా మంత్రి జూపల్లిని తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చర్యలు చేపడుతున్నారని ప్రశంసించారు. త్వరలోనే అన్ని మండలాలకు సబ్ స్టేషన్లు మంజూరు కానున్నాయని, ఎంతో కాలం నుంచి పెండింగ్లో ఉన్న నారాయణపేటకు రహదారి పనులు సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కేవలం పద్నాలుగు నెలల్లోనే మూడు కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని, ఇంత తక్కువ కాలంలో గతంలో ఏ మేరకు నిధులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి విషయంలో సహకరించాలని, కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని, మక్తల్ ప్రాంత అభివృద్ధి కోసం ఎవరు సలహాలు సూచనలు ఇచ్చినా వాటిని ఎమ్మెల్యే స్వీకరిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి పనులపై ఎవరైనా అవాకులు చవాకులు పేలితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, ఫయాజ్, నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, చిన్న నర్సిములు, మందుల నరేందర్, వాకిటి శ్యామ్, రవికుమార్, అశోక్ గౌడ్, శేఖర్ , బహదూర్, రాములు,ఆనంద్, రాము ,రత్న కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# సుందరగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**అక్షర విజేత:చిగురు మామిడి :**

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవాలయంలో శుక్రవారం రోజున హుండినీ దేవాలయ కార్యనిర్వాహన అధికారి కొండపతినీరాజు కుమార్, అలాగే కరీంనగర్,సహాయ కమిషన్ కార్యాలయం నుండి పరిశీలకులుగా వచ్చిన శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో హుండిని లెక్కించారు,ఏడు నెలలుగా భక్తులు వేసిన హుండి ఆదాయం 1 లక్ష,40 వేల 1562 రూపాయల ఆదాయం వచ్చినట్లు, పేర్కొన్నారు, ఈ లెక్కింపు కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ బూట్ల కవిత ఆలయ అర్చకులు శేషం నరసింహాచార్యులు నవీన్ కుమార్ ఆచార్యులు రాజరాజేశ్వర సమితి వేములవాడ సభ్యులు , సెకరెటరీ విలత , ఉషారాణి సంధ్య రాణి, రమాదేవి, సరోజన, స్వరూప, శైలజ మల్లవ,రమాదేవిసాయి లత, స్వప్న సుజాత మంగ,గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



అక్షరవిజేత మామడ:

ఎన్ఆర్ డిజిటల్ క్యాంపెయినింగ్ సంస్థ ప్రతినిధులు కాలగిరి నరేష్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి సంయుక్తం గా శుక్రవారం రోజున మండలం లోని పొన్కల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితం గా బ్యాగులు,పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ బాల్యదశ నుండి క్రమశిక్షణతో ఉండి ఏకాగ్రతతో చదివితే బంగారు భవిష్యత్ కు బాట వేసుకున్నట్లు అవుతుందని,చిన్నారుల కు తమ వంతు గా ప్రోత్సాహం,చేయూతను అందించినట్లయితే వారికి కొంత అండ గా నిలబడినట్లు వుంటుం దని భావించి ఈ కార్యక్రమాన్ని మండలం లోని అన్ని గ్రామాల్లో తమ సంస్థ ద్వారా మరింత ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఇంకా కార్యక్రమం లో కాలగిరి గంగారెడ్డి, రెడ్డి నర్సారెడ్డి,నవీన్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ,ప్రధానోపాధ్యాలు, విద్యార్థిని పాల్గొన్నారు.

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరవతో కిష్టంపేటలో సిసి రోడ్డు పూర్తి



అక్షర విజేత, కొమురవెల్లి:

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాలతో మంజూరైనటువంటి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిసి రోడ్లు 15లక్షల రూపాయల సిసి రోడ్లను శుక్రవారం రోజు ప్రారంభించడం జరిగింది. మా గ్రామం పై ప్రేమతో మా గ్రామానికి 15 లక్షల రూపాయల సిసి రోడ్లు మంజూరు చేయించిన కొమ్మూరు ప్రతాపరెడ్డి కి మా గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున, గ్రామ ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతాప్ అన్న నాయకత్వంలో పనిచేస్తామని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల ప్రధాన కార్యదర్శి సనాది భాస్కర్ మండల కార్యదర్శి పంజాల మల్లేశం గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జోగ్రిగల శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఆకుల సంపత్, గ్రామ శాఖనాయకులు లింగంపల్లి సుధాకర్ గౌడ్, ఆకుల దశయ, పిల్లుట్ల కుమార్, జై విష్ణు రెడ్డి, ఓంకారం, సంజీవరావు ఇతరులు పాల్గొన్నారు.

## కొమరవెల్లి మల్లన్న హుండీ ఆదాయం లెక్కింపు




అక్షర విజేత, కొమురవెల్లి:

సిద్దిపేట జిల్లాలోని అత్యంత పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపును చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి శుక్రవారం 2025 మార్చ్ 28 వ తేదిన 21 రోజుల హుండీ ఆదాయం లెక్కించగా సమకూరిన నగదు 1 కోటి 11 లక్షల 96 వేల 9 వందల 65 రూపాయలు, మిశ్రమ బంగారం 112 గ్రాములు, మిశ్రమ వెండి 9 కిలోల 200 గ్రాములు, విదేశీ కరెన్సీ 24 నోట్లు, మిశ్రమ బియ్యం 20 క్వింటాలు, హుండీ లెక్కింపు లో శివ రామ కృష్ణ భజన మండలి సేవ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే రామాంజనేయులు, ఏ చంద్రశేఖర్ అసిస్టెంట్ కమిషనర్ మెదక్, ధర్మకర్తలు కొప్పరపు జయ ప్రకాష్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్, మామిడాల లక్ష్మి, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, సురేందర్, ఆలయ అర్చకులు, సిబ్బంది, టిజిబి బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

అక్షర విజేత నర్సింహులపేట



మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి మూడు నెలల హుండీ లెక్కింపును, శుక్రవారం రోజున ఆలయ ఈవో వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ ,పరిశీలకు రాలు సమత మహబూబాబాద్, ఆధ్వర్యంలో (మదింపు) లెక్కింపు చేశారు, హుండీ ఆదాయం, 94070/- రూపాయల ఆదాయం వచ్చిందని, ఆలయ ఈవో తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ప్రధాన అర్చకులు నందనా చార్యులు, రామాచార్యులు, క్లర్క్ విష్ణు, ఆలయ వాచ్మెన్ , కోటగిరి రాములు మొదలగు వారు పాల్గొన్నారు

# బంజారా బిడ్డ రాంచందర్ నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలి

అక్షరవిజేత మహబూబాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో బంజారాలది కీలక పాత్ర

మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ అన్నారు.పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చి కాంగ్రెస్ ప్రభుత్వని నీలబెట్టడంలో బంజారా సమాజం ఏకపక్షంగా ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలకపాత్ర పోషించిందని ఇందిరా గాంధీ నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకి బంజారా బిడ్డలకు ఒక అవినామభావ సంబంధం ఏర్పడిందని ఇప్పటికి బంజారా తండాలలో ఇందిరా గాంధీని గుర్తు చేసుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ త్యాగాలను గుర్తు చేసుకుంటారని,ఇందిరమ్మ అంటే మాకు రిజర్వేషన్ కల్పించిన తల్లిగా భావిస్తారని ఇటువంటి ఎంతో గొప్ప చరిత్ర కలిగిన బంజారా జాతి తమ అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం నర గడిచిపోతున్న ఇప్పటి వరకు బంజారా జాతి నుండి ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వకపోవడం అనేది ఎంతో బాధాకరమైన విషయం అని భావించారు.విద్యావంతుడు స్నేహశీలి మదుర స్వభావి నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు డాక్టర్ రాంచందర్ నాయక్ పది సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నాయకుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన నాయకుడు వారికి మంత్రి పదవి ఇస్తే ప్రజల కష్టాలను తీరుస్తాడు,నిత్యం యువతను ప్రోత్సహిస్తూ చదువుకున్న యువకులు రాజకీయాలకు రావాలని ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలని ఉద్దేశంతో యువతకు ప్రాధాన్య ఇచ్చిన నాయకుడు.తెలంగాణలో 32 లక్షల మంది ఉన్న బంజారా జాతికి న్యాయం





జరగాలంటే నిత్యం జాతీ ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలి.తమ వైద్య వృత్తిలో స్వయంగా పేదల కష్టాలను చూసి చలించి వారి కష్టాలను తీర్చిదిద్దడానికి రాజకీయంగా అడుగుపెట్టి ప్రతిక్షణం వారికి అండగా ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇస్తే నేరుగా గిరిజనులకు ఇచ్చినట్టు అవుతుంది అని అన్నారు.

## ఆపిల్ కిడ్స్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్

గుణాత్మక విద్య అందించడమే లక్ష్యం

ఆపిల్ కిడ్స్ కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి



అక్షర విజేత, తాండూరు

తాండూరు పట్టణం షావుకార్పేట్ లోని ఆపిల్ కిడ్స్ ప్లే స్కూల్లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి పట్టాలను (సర్టిఫికెట్స్) అందజేశారు. విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్లే గ్రూప్ నుంచే విద్యార్థులకు ఆటపాటలతో కూడిన గుణాత్మక విద్యను అందించడమే తమ లక్ష్యం అన్నారు. మేధావుల అభిప్రాయాల అనుగుణంగా చిన్నారుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యను వ్యాపారంగా కాకుండా సేవాభావంతో, సమాజంలో మంచి ఉన్నతమైన వ్యక్తులుగా నేటి తరంను తయారు చేసేందుకు విద్యాసంస్థలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వనజ, టీచర్లు హారిక, సుష్మ, భార్గవి ఉన్నారు.

## ప్రమాద బీమానగదు అందజేత

అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో గల పెద్ద గోపవరం సొసైటీ లో సభ్యత్వం పొందిన ఇరువురు ఇటీవల మృతి చెందారు వారికి సొసైటీ నుంచి ఒక్కొక్కరికి రూ.50 వేలు నగదు మంజూరైనట్లు సొసైటీ చైర్మన్ అక్కిరెడ్డి చెప్పారు. శుక్రవారం మృతులుమర్రి భూమయ్య భార్య యశోదకి ,శీలం వెంకటేశ్వర్ రెడ్డి భార్య పద్మావతికి సొసైటీ తరఫునుంచి రూ.50 వేల నగదును సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, సూపర్వైజర్ సుధాకర్ ,సీఈవో వీర రెడ్డి వారి చేతుల మీదుగా బ్యాంకు నందు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీలో చేరికలు.

అక్షర విజేత... నారాయణపేట్ / మక్తల్



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు ,సిద్ధాంతాలు నచ్చి నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం హిందూపూర్ గ్రామం లోని యువకులు మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు %సతీ%. మణికంఠ, కృష్ణ మండలం నాయకులు హన్మంతు నేతృత్వంలో 20 మంది కి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు . మణికంఠ, హన్మంతు మాట్లాడుతూ హిందూపూర్ గ్రామం నుంచి యువకులు జనసేన పార్టీ కి మద్దతుగా వచ్చినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన స్థానం కల్పిస్తామని,జనసేన పార్టీ స్థానిక ప్రజల యొక్క వివిధ సమస్యలపైన పోరాటాలు చేస్తూ పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కారం చూపే విధంగా ప్రజలకి మీ ద్వారా నమ్మకం ,భరోసా ఇవ్వాలని తెలిపారు.కొత్తగా చేరిన వారిలో . మహేష్, రెడ్డి, అరవింద్, %ని%.మహేష్,హుస్సేన్,సురేష్, వీరేష్, బస్వరాజ్, అంజి, హన్మంత్, రాఘవేంద్ర,తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రామన్న గౌడ్, బాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్

అక్షర విజేత ఇల్లంతకుంట:



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున మాజీ సర్పంచ్ గోడిశెల జితేందర్ గౌడ్ ఇఫ్తార్ విందులో పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ మత సామరస్యమే మన భారతీయత లక్ష్యం అని భక్తి శ్రద్ధలతో సత్వగుణం అలవడుతుంది అన్నారు.భారతదేశం అంటేనే భిన్న మతాలు, కులాలు, వర్గాల కలయిక అని, భిన్నత్వంలో ఏకత్వం అన్నారు. ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా వారికి అల్లా ఆశీస్సులు ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షల్లో పాల్గొంటారని, పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తున్నాయన్నారు.పండుగ ‘ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే,దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుందన్నారు .పండుగ మానావాళికి హితాన్ని బోధిస్తుందని ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే “రంజాన్” పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుందన్నారు.అనంతరం మసీద్ పౌండర్ షర్ పద్దిన్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎలవేణి రమేశ్,కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి,రేగుల బిక్షపతి,ల్యాగల బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగర కేంద్ర బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ ఎండి,వై కృష్ణారావు నూతన నియామకంమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే

అక్షర విజేత, తాండూరు



తెలంగాణ రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు (టెస్కాబ్) మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) గా వై.కృష్ణారావు నూతనంగా నియామకం నియమించారు.ఈ శుభ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,కోకపేట్ లో శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ, వై.కృష్ణారావు కు తాండూరు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు

## భూ కబ్జా... చోద్యం చూస్తున్న తాసిల్దార్.. 721 సర్వే నెంబర్ భూమి ఎవరికి సొంతం..

ప్రభుత్వ భూములను కాపాడే నాథుడు లేడా..??

మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు..??

స్థానిక అధికారులపై ఆరోపణ చేస్తున్న మాజీ సర్పంచ్ పుట్ట గంగిరెడ్డి

అక్షర విజేత వీపనగండ్ల:



వీపనగండ్ల మండల కేంద్రంలో 721 సర్వే నెంబర్ భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని స్థానిక తాసిల్దార్ వరలక్ష్మి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని మాజీ సర్పంచ్ పుట్ట గంగిరెడ్డి ఆరోపణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం భూమి ప్రధానమైన రోడ్డుపై కబ్జాకు గురవుతుందని గతంలోని స్థానిక తహసిల్దార్ వరలక్ష్మికి ఫిర్యాదు చేసిన ఆ ఫిర్యాదు పై ఎలాంటి చర్యలు లేవని మాజీ సర్పంచ్ పుట్ట గంగిరెడ్డి విమర్శించారు. ప్రభుత్వం భూమి ప్రధానమైన రోడ్డుపై ఇరువైపులా కంచ ఏర్పాటు చేసి కబ్జా చేస్తుంటే చూసి చూడనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు.కబ్జాకు గురైతున్నటువంటి 721 సర్వే నెంబర్ భూమిని బాధ్యతరహితంగా అధికారులు చర్యలు తీసుకోకుండా చట్టాలను తుంగలతోకి కబ్జా చేస్తున్న వారి వైపు చూస్తూ వెళ్లిపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ చట్టాన్ని రెవెన్యూ అధికారులే ఉల్లంఘిస్తున్నారని మాజీ సర్పంచ్ గంగిరెడ్డి విమర్శించారు. 721 సర్వే నెంబర్ భూమిని ఆక్రమించిన వారిపై జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.



# పింక్ డ్రెస్‌లో రకుల్ ప్రీత్ సింగ్

ఈరోజుల్లో పెళ్లయిన హీరోయిన్స్ కూడా సినిమాల్లో, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్నారు. అందులో రకుల్ ప్రీత్ సింగ్ ఒకరు. టాలీవుడ్‌లో హీరోయిన్‌గా పరిచయమయిన రకుల్.. ఆ తర్వాత బాలీవుడ్ బాటపట్టింది. బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన తర్వాత అక్కడే ఒక హీరోను ప్రేమించి పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత ఇప్పటివరకు ఒకేఒక్క సినిమాలో కనిపించింది రకుల్. అది కాకుండా పూర్తిగా సోషల్ మీడియాతోనే తన ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. తాజాగా బెడ్‌పై వింత ఫోజులతో మనసారా నవ్వుతూ ఫోటోలు షేర్ చేసింది రకుల్ ప్రీత్ సింగ్.




# ప్రత్యర్థుల్ని ఆటాడే పెద్ది

అగ్రహీరో రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మైత్రీమూవీమేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్న పానిండియా ప్రాజెక్ట్‌కు 'పెద్ది' అనే పేరు ఖరారు చేశారు. గురువారం రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. మ్యాసీ హెయిర్ స్టైల్‌తో.. రగ్గ్‌డ్ గడ్డంతో, ముక్కుకు రింగుతో సిగార్ వెలిగిస్తూ.. ఫెరోషియస్‌గా ఓ లుక్‌లో రామ్‌చరణ్ కనిపిస్తుంటే.. ఫ్లడ్ లైట్లతో ప్రకాశిస్తున్న స్టేడియం బ్యాక్‌డ్రాప్‌లో క్రికెట్ బ్యాట్ పట్టుకుని సీరియస్‌గా చూస్తూ.. మరో లుక్‌లో రామ్‌చరణ్ దర్శనిస్తున్నారు. రామ్‌చరణ్ పాత్రలోని పవర్‌ని ఎస్టాబ్లిష్ చేసేలా 'పెద్ది' అనే టైటిల్‌ని దర్శకుడు బుచ్చిబాబు సానా నిర్ణయించారని, భారీ బడ్జెట్‌తో అత్యాధునిక సాంకేతికత, అత్యద్భుతమైన విజువల్స్‌తో, ప్రపంచస్థాయి నిర్మాణ విలువలతో ఓ ఎపిక్‌గా ఈ సినిమా రూపొందుతున్నదని, ప్రేక్షకులకు మరపురాని అనుభవం ఇచ్చే సినిమా ఇదని నిర్మాతలు తెలిపారు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ అగ్రహీరో శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. జగపతిబాబు, దివ్యేందు శర్మ ముఖ్య పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: రత్నవేలు, సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, నిర్మాత: వెంకట సతీష్ కిలారు.




# నా డ్రీమ్ డైరెక్టర్ ఆయనే..

భారతీయ సినిమాలో డ్రీమ్ డైరెక్టర్లనగానే ప్రముఖంగా వినిపించే పేర్లు.. మణిరత్నం, రాజమౌళి, సంజయ్‌లీలా భన్సాలీ, శంకర్. ఈ నలుగురి సినిమాల్లో నటించాలని హీరోహీరోయిన్లు పలవరిస్తుంటారు. ఇటీవల కమల్ ముద్దుల తనయ శ్రుతీహాసన్ కూడా తన కలల దర్శకుడి పేరు వెల్లడించారు. అయితే.. పైన పేర్కొన్న లిస్ట్‌లో ఆ దర్శకుడు లేడు. ఇంతకీ ఆ డైరెక్టర్ ఎవరనుకుంటున్నారు? అతనే లోకేష్ కనకరాజ్. ఖైదీ, విక్రమ్, లియో సినిమాలతో బాక్సాఫీస్ దుమ్ము దులిపిన లోకేష్ కనకరాజ్ తన డ్రీమ్ డైరెక్టర్ అని శ్రుతీ హాసన్ చెప్పారు. ఆయన దర్శకత్వంలో నటించాలనేది తన కల అని. ఆ కల 'కూలీ' సినిమాతో నెరవేరినందుకు సంతోషంగా ఉందని శ్రుతీహాసన్ ఆనందం వ్యక్తం చేశారు. ' 'విక్రమ్' సినిమా చూసినప్పుడు నేను పొందిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. అప్పాని నేను ఎలా చూడాలనుకున్నానో.. ఆ సినిమాలో అలా కనిపించారు. రాబోతున్న 'కూలీ'లో రజనీ అంకుల్ కొత్త అవతారాన్ని చూస్తారు. ఇందులో నా పాత్ర గురించి నేను మాట్లాడను.. అది సస్పెన్స్..' అంటూ చెప్పుకొచ్చింది శ్రుతి హాసన్. నిజానికి 'కూలీ' కంటే ముందు లోకేష్ దర్శకత్వంలో ఓ రొమాంటిక్ యాడ్ షూట్‌లో నటించారు శ్రుతిహాసన్. ఆ యాడ్ షూట్ తర్వాత వారిద్దరూ రిలేషన్‌లో ఉన్నట్టు వార్తలు కూడా వచ్చాయి.




# మ్యాడ్ స్క్వేర్ ఓవర్సీస్ ప్రీమియర్ టాక్

నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన వినోదాత్మక చిత్రం మ్యాడ్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ రూపొందించిన 'మ్యాడ్' చిత్రం 2023లో విడుదలై ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని, భారీ బ్లాక్ బస్టర్ ను సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది మ్యాడ్. గతేడాది ఈ బ్లాక్‌బస్టర్ సినిమా 'మ్యాడ్'కి సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్'ని తీసుకువచ్చారు మేకర్స్. ఫస్ట్ పార్ట్ హిట్ కావడం, ట్రైలర్, సాంగ్స్ సూపర్ హిట్ కావడంతో ఆడియెన్స్ లో ఈ సినిమా పట్ల మంచి అంచనాలే ఉన్నాయి. ఓవర్సీస్ ప్రీమియర్స్ తో రిలీజ్ అయిన ఈ సినిమా టాక్ ఎలా ఉందో తెలుసుకుందాం. మేకర్స్ ముందునుండి చెప్తున్నట్టు ఈ సినిమాలో కథ అని ఏమి ఉండదు. ఉండేదల్లా నాలుగు కామెడీ సీన్స్, నాలుగు పాటలు, చిన్న చిన్న పంచ్ లు. ఇవే మ్యాడ్ సినిమాను సూపర్ హిట్ కావడానికి దోహదం చేసాయి. ఇప్పుడు మ్యాడ్ స్క్వేర్ లోను అంటె కథ ఏమి ఉండదు. ఫస్ట్ హాఫ్ లో వచ్చే లడ్డు పెళ్లి ఎపిసోడ్ హిలేరియస్ గా సాగింది. ఓవరాల్ ఫస్ట్ హాఫ్ కామెడీ నవ్వించింది. కానీ సెకండ్ హాఫ్ లో ఆ కామెడీ కాస్త నెమ్మదించడంతో పాటు ఫోర్స్డ్ గా అనిపించింది. స్వాతి రెడ్డి సాంగ్ మాస్ అదనపు ఆకర్షణ. లీడ్ క్యారెక్టర్స్ తమ తమ పరిధిలో మెప్పించారు. మొత్తానికి మ్యాడ్ స్క్వేర్ ఒక సరదాగా కాసేపు నవ్వుకునే సినిమా అని ఓవర్సీస్ నుండి వినిపిస్తున్న టాక్.




# హాట్ హాట్‌గా..

గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆమెకు ఇండియాలోనే కాకుండా హాలీవుడ్ లో కూడా అభిమానులు ఉన్నారు. బాలీవుడ్ లోనే అత్యధికి రెమ్యునరేషన్ అందుకునే హీరోయిన్ గా ఆమెకు పేరుంది. తాజాగా మరోసారి రెచ్చిపోయింది. ఈ సారి బ్రాలో అందాలను మొత్తం పరిచేసింది. నడుము అందాలతో పాటు ఎద పరువాలు చూపిస్తూ రచ్చ చేసింది. ఈ ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తోంది. వయసు పెరిగినా సరే ప్రియాంక అందాలు తగ్గలేదని.. గ్లోబల్ బ్యూటీ అంటే ఆ మాత్రం ఉండాల్సిందే అంటున్నారు ఫ్యాన్స్.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com